నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 26-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 315 | పేజీలు: 4 | వెల: రూ.1/-

జానీ మాస్టర్ కేసులో కీలక మలుపు

ప్రముఖ సినీ కొరియెగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. లేడీ కొరియోగ్రాఫర్ పై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈవెంట్ల పేర్లతో పలు ప్రాంతాలకు తీసుకెళ్లి ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఛార్జ్ షీట్ లో పేర్కొన్నారు. తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ

భయం గొలిపేలా నిప్పులు చిమ్ముతూ..

అమెరికాలోని హవాయ్ దీవుల్లో ఉన్న కిలౌవా అగ్నిపర్వతం... ఒక్కసారిగా బద్దలైంది. భారీ శబ్దంతో లావా బాంబులు, విషవాయువులను ఎగజిమ్మింది. ఆ తర్వాత నుంచి భారీ స్థాయిలో లావా వెలువడుతోంది. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయం (మన కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయం)లో ఈ అగ్నిపర్వతం బద్దలవడం మొదలైందని అమెరికా జియాలజికల్ సర్వే (యూఎస్ జీఎస్) విభాగం ప్రకటించింది.

తెలుగు రాష్ట్రాల్లో అంబరానంటిన క్రిస్మస్ వేడుకలు

- ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చిలు కిటకిటలాడాయి

- తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి
- మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోయి
- ఏపీ ఇటు తెలంగాణలో చర్చిల్లో సందడి వాతావరణం

డిసెంబర్25,(నిజం చెపుతాం) తెలుగు రాష్ట్రాల్లో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతుల్లో చర్చిలు వెలిగిపోతున్నాయి. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చిలు కిటకిటలాడుతున్నాయి. చిన్నారులు శాంతాక్లాజ్ వేషధారణలతో ఆకట్టుకుంటున్నారు. అర్ధరాత్రి నుంచే ప్రార్థనలు ప్రారంభించారు. ఏసుజన్మవృత్తాంతాన్ని తెలిపేలా భారీ సెట్టింగులతో చర్చిలు కళకళలాడుతున్నాయి. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి విశ్వాసులకు ఆశీస్సులు అందజేస్తున్నారు. అటు ఏపీ ఇటు తెలంగాణలో చర్చిల్లో సందడి వాతావరణం కనిపిస్తోంది. విజయవాడ గుణదల మేరిమాత చర్చిలో క్రైస్తవులు భారీ ఎత్తున వచ్చి ప్రార్థనలు చేసి ఒకరినొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హనుమకొండ జిల్లా కరుణాపురం క్రీస్తు జ్యోతి చర్చి ప్రార్థనలతో మార్మోగింది. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసరాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. ప్రార్థనా మందిరం క్రైస్తవ ఆరాధన, పాటలు మరియు దేవుని పదాల పఠనంతో నిండిపోయింది. వరంగల్ జిల్లాలో క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కాజీ పేటలోని పలు ప్రార్థనా మందిరాలు విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా వెలిశాయి. రాత్రి ప్రత్యేక పూజలు భక్తులను అలరించాయి. కాజీ పేటలోని ఫాతిమానగర్ చర్చిలో అర్ధరాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది

- మా ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలి - సీఎం రేవంత్ రెడ్డి

- మెదక్ చర్చి వందేళ్ల వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉంది
- గతేడాది పీసీసీ నాదాలో వచ్చి సీఎంగా వస్తానని మొక్కుకున్నాను..
- పాస్టర్లు సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ చర్చి నమూనాను జ్ఞాపికగా అందజేత
- చర్చిలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

మెదక్,డిసెంబర్25,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి మెదక్ పర్యటనలో భాగంగా ముందుగా ఏడుపాయల అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి మెదక్ కేథడ్రల్ చర్చికి చేరుకున్నారు. చర్చికి చేరుకున్న అనంతరం పాస్టర్లు సీఎం రేవంత్ రెడ్డికి మెదక్ చర్చి నమూనాను జ్ఞాపికగా అందజేశారు. అనంతరం సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. గతేడాది పీసీసీ నాదాలో వచ్చి సీఎంగా వస్తానని మొక్కుకున్నా అన్నారు. ఈ ఏడాది సీఎం హెరీదాలోనే మెదక్ చర్చికి వచ్చానని అన్నారు. మెదక్ చర్చి వందేళ్ల వేడుక జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. క్రైస్తవ సోదరులకు పేరు పేరున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మా ప్రజా ప్రభుత్వాన్ని దీవించాలని సీఎం కోరారు. పేదల ప్రభుత్వం ఉన్నప్పుడు మీకు న్యాయం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎక్కువగా దళిత, గిరిజన క్రైస్తవులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. వంట బోనస్ కూడా కర్షకులకు మా ప్రభుత్వం ఇస్తోందన్నారు. రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసి పేద రైతులకు భరోసా ఇచ్చామన్నారు మా ప్రభుత్వం పది కాలాల పాటు వర్ధిల్లాలని అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. ఏ అవసరం ఉన్న మంత్రులు దామోదర, కొండా సురేఖ దృష్టికి తీసుకురావాలని కోరారు అందరికి మరోసారి హ్యాపీ క్రిస్మస్ అని సీఎం తెలిపారు.

తెలంగాణలో విద్యుత్ డిమాండ్ క్రమంగా పెరుగుతుంది

- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

- 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి లక్ష్యంతో ముందుకెళ్తున్నాం
- అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి
- కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించినట్లు వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం) 2030 నాటికి స్వచ్ఛమైన, స్థిరమైన 20 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హరిత ఇంధనానికి పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, జాతీయస్థాయిలో పెట్టుకున్న లక్ష్యాన్ని అందుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కొత్త క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ విధానాన్ని ప్రతిపాదించిందన్నారు. దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ విద్యుత్ డిమాండ్ క్రమంగా పెరుగుతోందన్నారు. 2023-24లో 15,623 మెగావాట్లుగా ఉన్న విద్యుత్ డిమాండ్ 2027-28 నాటికి 20,968, 2034-35లో 31,809 మెగావాట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజాప్రభుత్వం

తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై ప్రశంసలు కురిపిస్తూ రాహుల్ గాంధీ లేఖ

- ప్రజలకిచ్చిన హామీలను అమలు చేసే దిశగా సాగుతున్నామంటూ పొన్నం లేఖ
- పొన్నం ప్రభాకర్‌కు తిరిగి లేఖ రాసిన రాహుల్ గాంధీ
- ప్రజాప్రభుత్వం ఉత్తమ పనితీరు కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానంటూ లేఖ

హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం) తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఉత్తమ పనితీరును కనబరుస్తుందని, ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో మరింత ముందుకు వెళతామని పేర్కొంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏఐసీసీ అగ్రనేతకు లేఖ రాశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందని రాహుల్ గాంధీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ లేఖకు రాహుల్ గాంధీ ప్రత్యుత్తరం రాశారు. హామీలను అమలు చేసే దిశగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు అంటూ పొన్నంకు రాసిన లేఖలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ చేపట్టిన కార్యక్రమాలను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ప్రజా ప్రభుత్వంలో మంచి పనితీరు కొనసాగాలని ఆకాంక్షించారు.

అలవికాని హామీలు అమలు చేయలేక డ్రామాలు..

– బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలవికానీ హామీలు అమలు చేయలేక డ్రామాలు నడిపిస్తున్నారని మండిపడ్డారు. ఏదో ఎజెండా సృష్టించి ఫేక్ ప్రచారాలు చేస్తు ప్రజల తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ చేసిన పాపాలు కడిగితే పోవని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు. కొత్త వేషం వేసుకొని కమ్యూనిస్టు అవతారం ఎత్తారన్నారు. పాకిస్తాన్. చైనా భూ ఆక్రమణ ఇప్పుడు జరగలేదన్నారు. ప్రధాని కోసం మత ప్రాతిపదికన దేశాన్ని విడగొట్టింది నెహ్రూ కుటుంబం, కాంగ్రెస్ పార్టీ అన్నారు. మణిపూర్ లో జరుగుతున్న సంఘటనలు దురదృష్ట కరం అన్నారు.'రాజకీయ రంగు పులిమి రెచ్చగొట్టే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందని మండిపడ్డారు. ఎటువంటి చర్చకైన బీజేపీ సిద్ధమని తెలిపారు. తప్పుడు ప్రచారానికి కేంద్రంగా తెలంగాణ మారిందన్నారు. అమిత్ షా వీడియో ను మార్ఫింగ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తెలంగాణ ప్రజలు బీజేపీకి 8 ఎంపీ సీట్లు ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

మహిళలను ప్రభుత్వం నమ్మించి మోసం చేసింది

- ఇచ్చిన హామీలను కాంగ్రెస్ తుంగలో తొక్కింది: ఎమ్మెల్సీ కవిత

- ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందని వ్యాఖ్య
- కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయని విమర్శ

మెదక్,డిసెంబర్25,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటినీ తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మెదక్ చర్చిని సంప్రదించిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయన్నారు. మహిళలను ఈ ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని ధ్వజమెత్తారు.ప్రతి మహిళకు నెలకు రూ.2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని ఎన్నికల సమయంలో చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఆ హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.30 వేలు బాకీ పడిందన్నారు. పద్దెనిమిదేళ్లు నిండిన ఆడపిల్లలకు ఇస్తామన్న స్కూటీ ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో నేరాలు 40 శాతం పెరిగాయన్నారు.

ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ..

- బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి
- రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వారి మధ్య చర్చ
- ఆరు నెలల్లో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనుల వివరించిన ఏపీ సీఎం
- అమరావతికి కొత్త రైల్వే లైన్ మంజూరు

న్యూఢిల్లీ,డిసెంబర్25,(నిజం చెపుతాం) సిఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా నివాసంలో జరిగిన ఎన్డీఏ పక్షాల సమావేశంలో సిఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.
ఎన్డీఏ మీటింగ్ అనంతరం కేంద్ర ఉక్కుశాఖా మంత్రి కుమార స్వామిని సిఎం చంద్రబాబు కలిశారు.

శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్లు ఇస్తున్నాం

– అల్లు అరవింద్

హైదరాబాద్,డిసెంబర్25,(నిజం చెపుతాం) సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు శ్రీతేజ్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి 'పుష్ప-2' టీమ్ భారీగా పరిహారాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చింది. శ్రీతేజ్ ను చూసేందుకు అల్లు అరవింద్, దిల్ రాజు, సుకుమార్ కిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. శ్రీతేజ్ ను, ఆయన తండ్రిని పరామర్శించారు.

కొలిచిన వారికి వరాలిచ్చే వరసిద్ధి వినాయకుడి ప్రథమ వార్షికోత్సవం

- ఘనంగా నిర్వహించిన భక్తులు

ఆదోని డిసెంబర్ 25 (నిజం న్యూస్ రిపోర్టర్ శంకర్) పట్టణంలో తుంగభద్ర ప్రాజెక్టు కార్యాలయ అవరణంలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భాగంగా ఉదయం పంచామృతాభిషేకం, లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా టిబిపి బోర్డు ఈఈ మాట్లాడుతూ దేవాలయం నిర్మించి ప్రథమ సంవత్సరం అయినందున ప్రథమ వార్షికోత్సవాన్ని టిబిపి కాలనీవాసులు, భక్తులు సహకారంతో ఘనంగా ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని ప్రతి ఏటా ఇలాగే ఘనంగా జరిగే విధంగా ఆవరసిద్ధి వినాయకుడు ఆశీస్సులు ఇవ్వాలని కోరారుఈ కార్యక్రమంలో ఏఈఈ షఫీ బోర్డు సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

రాజకీయాలకు వన్నెతెచ్చిన రాజ నీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజపేయి

- శత జయంతి వేడుకలో మంత్రి వాసంశెట్టి సుభాష్.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,)డి సెంబర్ 25:చల్లా శ్రీనివాస్ నిజం ఇంచార్జ్.. నిజం న్యూస్.. దేశంలో రాజకీయాలకి పన్నె తెచ్చిన రాజ నీతిజ్ఞుడు, భారతదేశ పూర్వ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అటల్ బిహారీ వాజపేయి శత జయంతి సందర్భంగా బుధవారం రామచంద్రపురంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ వాజపేయి మానవతా విలువలు, అంకిత భావం,గొప్ప ఆదర్శ భావాలు కలిగిన వ్యక్తిగా కొనియాడారు. వ్యక్తిత్వం, సమర్థత, అనుభవం కలగలిపిన అజాత శత్రువుగా భారతదేశ ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. తన సహచరుడు, బిజెపి అగ్రనేత ఎల్కే అద్వానీ పరస్పర సహకారంతో భారతీయ జనతా పార్టీని స్థాపించి సమర్థవంతుడైన నాయకునిగా, భారతదేశ ప్రధానిగా పాలన అందించి దేశ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించారన్నారు. విలక్షణ రాజకీయ దురందరుడిగా, సాహిత్యాభిలాషిగా, పాత్రికేయునిగా, బహుభాషా కోవిదుడుగా కీర్తి ప్రతిష్టలు సంపాదించు కున్నారన్నారు. అలాగే 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గెలుచుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ మహనీయుని స్మరించుకోవడం ఆనందకరమన్నారు. నేటితరం రాజకీయ నాయకులు స్వర్గీయ వాజపేయి ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

కేవల కిషన్ ముదిరాజ్ జాతర పోస్టర్ ను విడుదల చేసిన ఆలేరు ముదిరాజ్ సంఘం

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) దోపిడీదారుల గుండెల్లో దడ పుట్టించిన,రైతు కూలీల కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రజల మనిషి ముదిరాజ్ ముద్దుబిడ్డ కామ్రేడ్ కేవల్ కిషన్ ముదిరాజ్ తెలంగాణ ప్రభుత్వం చే అధికారికంగా గుర్తింపబడిన జాతర,కెవల్ కిషన్ ముదిరాజ్ జాతర పోస్టర్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం నాడు ఆలేరు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేర్ కాంగ్రెస్ పార్టీ,మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పొన్నం బాలయ్య,పండ్ల యూనియన్ అధ్యక్షుడు యాట రాము,గురజాగుంట శీను,యాట శివ,కాసుల బాబురావు,చాగంటి ఎల్లయ్య,యాట కిరణ్ బాయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైన శారజీపేట విద్యార్థులు

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శారాజిపేటకు చెందిన విద్యార్థులు సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.జ్యోతిరాజ్ మరియు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల భువనగిరి లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఖో ఖో లో ఆలకుంట్ల వైష్ణవి,దూడల తేజస్వి అలాగే కబడ్డీ విభాగంలో వస్పరి జాగృతి అత్యున్నత ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయి సీఎం కప్ కు ఎంపికైనట్లు తెలిపారు. వీరు డిసెంబర్ 26వ తేదీ నుండి 29వ తేదీ వరకు వరంగల్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని అన్నారు. క్రీడాకారుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు,సంజీవరెడ్డిరామచందర్,నసీరుద్దీన్,కాంతారావు,శ్రీనివాస్,కృపాకర్, దయాకర్,సంగీత,దివాకర్ తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

మోడరన్ కాలేజీలో తల్లిదండ్రులకు జేఈఈ /నీట్ అవేర్నెస్ కార్యక్రమం

- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)డిసెంబర్ 25..చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.. నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బుధవారం జేఈఈ/నీట్ విద్యార్థుల తల్లిదండ్రులకు అవేర్నెస్ మీట్ నిర్వహించారు. మోడరన్ అధినేత లయన్ జి. వి. రావు మాట్లాడుతూ... ప్రణాళిక బద్ధంగా జేఈఈ /నీట్ షెడ్యూల్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం సంతోషదాయకం అన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ.... హైదరాబాద్ కు చెందిన ఐ –ఐకాన్ అకాడమీ సౌజన్యంతో పటిష్టమైన ప్రణాళికతో జెఈఈ /నీట్ కోర్సులు బోధన జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదివి,మోడరన్ లో జూనియర్ కాలేజీలో జెఈఈ ప్రోగ్రామ్ విద్యార్థినిగా అత్యుత్తమ ర్యాంక్ సాధించి , అనంతరం ప్రతిష్టాత్మక నాగపూర్ ఎన్.ఐ. టి. లో బి.టెక్ పూర్తిచేసి,ప్రస్తుతం ఢిల్లీలో సివిల్స్ కి ప్రిపేర్ అవుతున్న ఎన్. నితిషా కార్యక్రమంలో పాల్గొని పేరెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ... మోడరన్ జూనియర్ కాలేజ్ నందు అత్యుత్తమశిక్షణ ప్రణాళిక బద్ధంగా ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ విద్యార్థులకు మోడరన్ విద్యాసంస్థలు పూర్తిగా సపోర్ట్ చేస్తుండటం హర్షణీ యమన్నారు. వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్,కాంపిటేటివ్ సెల్ అధ్యాపకులు పాల్గొన్నారు.

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వజ్ పయ్ శత జయంతోత్సవం...

- ఘనంగా నివాళులు అర్పించిన బిజెపి పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్25,(నిజంచెపుతాం):భారత మాజీ ప్రధాని,భారతరత్న మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్ పాయయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ వాజ్ పాయ్ దేశ ప్రధానిగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకువచ్చినటువంటి మహనీయుడని,ప్రధానమంత్రి సడక్ యోజన పథకం ద్వారా దేశంలోని ప్రతి పల్లెకు రోడ్లను వేయించడంతో పాటుగా భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రదేశాల సరసన నిలబెట్టడం కోసం అను పరీక్షలను సైతం విజయవంతంగా నిర్వహించినటువంటి గొప్ప దార్శనికుడు అటల్ బిహారీ వాజ్ పాయ్ వారు చూపిన మార్గంలోనే ఈనాటి భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందని వారి శతజయంతిని పురస్కరించుకొని సుపరిపాలన దినోత్సవ వేడుకలను సంవత్సర కాలం పాటు నిర్వహించాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి,జిల్లా నాయకులు వంగరి రఘు,మండల ప్రధాన కార్యదర్శి బండమీది కిరణ్,ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్,ప్రధాన కార్యదర్శి గూడూరు మంజునాథ్ రెడ్డి,మండల నాయకులు నర్రి నరసింహ,సీనియర్ నాయకులు గూడూరు ఇంద్రసేనారెడ్డి,వీరమల్ల జంగయ్య గౌడ్,గూడెల్లి బాలరాజు నెల్లికంటి శ్రీశైలం యాదవ్,గంజి అనిల్,జరుపుల వినోద్ కుమార్,నెల్లికంటి నరసింహ యాదవ్, భూత్ అధ్యక్షులు వంటల గణేష్ యాదవ్,గజం భద్రయ్య,సాయి,శివకుమార్, వాంకుడోత్ హాతీరామ్ నాయక్,సుర్వి గాలయ్య గౌడ్,రాజు నాయక్, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయి జయంతి

యాదగిరి గుట్ట,డిసెంబర్25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో భారత రత్న,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మట్లాడుతూ ఈ రోజు దేశ వ్యాప్తంగా సుపరి పాలన దినోత్సవం గా జరుపు కొంటున్నాము. భారత జాతికి శాంతిమంత్రం జపించడమే కాదు,యుద్ధతంత్రం కూడ తెలుసునని నిరూపించిన నాయకుడు, వాజ్ పేయి అని తన జీవితాన్ని భారతమాత సేవకై అంకితమిచ్చిన దేశభక్తుడని,ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి పార్టీలు ఉంటాయి పోతాయి,కానీ దేశం ముఖ్యం,దేశంలో ప్రజాస్వామ్యం ముఖ్యమని చాటిచెప్పిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. అనంతరం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి లో బ్రెడ్,పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాటూరి అచ్చయ్య,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిషన్ నాయక్,మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి,బందారపు మల్లేష్ గౌడ్,దొమ్మట ప్రభాకర్,కిసాన్ మోర్చాసుడుగు రాజారెడ్డి, సీనియర్ నాయకులు బోనగిరి శ్యామ్,ఆలేటి కర్ణ,వాల్మీకి అజయ్,సురేష్,దేవేందర్,వంగ శ్రీకాంత్,గాదె వంశి తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పయ్ శత జయంతోత్సవం

- నివాళులు అర్పించిన బిజెపి పార్టీ మండల నాయకులు జర్పుల వినోద్

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్25 (నిజంచెపుతాం):భారత మాజీ ప్రధాని,భారతరత్న మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల నాయకులు జర్పుల వినోద్ అటల్ బిహారీ వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రాజు నాయక్, ఎారీట కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

చౌటుప్పల్ కు చేరుకున్న శ్రీ బాలకృష్ణ గురుస్వామి గోరక్ష మహా పాదయాత్ర

- గోవులు జాతీయ ప్రాణిగా ప్రకటించాలి-
- శ్రీ బాలకృష్ణ గురుస్వామి

చౌటుప్పల్ డిసెంబర్ 25(నిజం చెపుతాం): చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి శ్రీ బాలకృష్ణ గురు స్వామి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గోమహా పాదయాత్రలో భాగంగా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలు 6900 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి గోమాతతో విచ్చేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘాలు, గోమాత సంఘాలు,వివిధ పార్టీల నాయకులు ముఖ్యంగా పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు మరియు మహిళలు మంగళహారతులతో గోమాతను మరియు బాలకృష్ణ స్వామిని స్వాగతించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ ఈ గోరక్ష మహా పాదయాత్ర ముఖ్య ఉద్దేశం దేశవాళీ గోవులను,ఎడ్లను కాపాడాలని,గో ఉత్పత్తులను వాడి గో ఆధారిత వ్యవసాయం చేసి ఈ మట్టిని,మనం నివసిస్తున్న భూమిని,ఈ పర్యావరణాన్ని కాపాడి సమాజంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యకరంగా జీవించాలంటే వైజ్ఞానిక పరంగా గోసంతతి వల్లే కలిగే ప్రయోజనాలు ఊరూరా చాటిచెబుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని అన్ని జాతులు,అన్ని కులాలు,అన్ని మతాలు,అన్ని పార్టీలు రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ దేశ ప్రజలందరూ బాగుండాలని చేస్తున్న ఈ మహా యజ్ఞానికి సహకరిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు. ఆవు పాలు,పెరుగు,నెయ్యి గోమూత్రము,పేడ, గోమయ్యము వీటిని పంచగవ్యాలంటారు. అవి పౌష్టిక ఆహారాలు కాక అద్భుతంగా పనిచేసే దివ్య ఔషధాలు. అమృత తూల్యము మరియు పరమ పవిత్రం పంచగవ్య చికిత్సల ద్వారా ఎన్నో రకాల భయంకరమైన రోగాలు కూడా అతి సులభంగా తగ్గి పోతున్నాయన్నారు. గోవులను రక్షించాలని గో సేవ చేయాలనుకునే ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛమైన దేశవాళి ఆవుపాలు,పెరుగు, నెయ్యి మరియు గౌహ ఉత్పత్తులు వాడి వ్యవసాయం చేసి గౌరవంగా ఈ భూమిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి,రాపోలు విగ్నేష్ గురుస్వామి దేవాలయ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురుస్వామి కోశాధికారి అంతటి రాము గురు స్వామి,పెద్దగోని రమేష్ గౌడ్ స్వామి,గో మహా పాదయాత్రకు మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు 18వ వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర సూర్పి నరసింహా గౌడ్,మోగదాల రమేష్ గౌడ్,బొడిగె బాలకృష్ణ గౌడ్ చెరుకు లింగస్వామి గౌడ్,ముత్యాల భూపాల్ రెడ్డి,రమనగోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఉడుగు వెంకటేష్ గౌడ్,దాసోజు బిక్షమాచారి,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుర్రం వెంకటేశం,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,గుండెబోయిన అంజయ్య గురుస్వామి, చెవ్వగోని వెంకటేష్ గౌడ్,చెరుకు అశోక్ గౌడ్,చెవ్వగొని మహేష్ గౌడ్, అమృతం అశోక్, డాక్టర్ అనిల్ స్వామి, గుండెబోయిన శ్రీశైలం,సుక్క సుదర్శన్,పల్చం రాజేష్,శశికాంత్, తూర్పాటి వెంకటేష్ , కందుల వెంకటేష్ గౌడ్,సుర్పి గణేష్ గౌడ్,గుత్తికొండ సుధీర్,రామకృష్ణ, రాజశేఖర్,రమణ స్వామి,వేణు,కౌశిక్, దోర్నాల పాండు,కందులవెంకటేష్ గౌడ్,సుర్పి గణేష్ గౌడ్,గుత్తికొండ సుధీర్,రామకృష్ణ, రాజశేఖర్,రమణ స్వామి,వేణు,కౌశిక్, దోర్నాల పాండు,కందుల యాదయ్య గౌడ్ తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

ఆలేరు వాజ్ పై జయంతి సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ బి.జే.పీ నాయకులు

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) హిందూ జాతీయ వాదాన్ని తెరపైకి తెచ్చిన రాజనీతజ్ఞుడు,భారత రాజకీయాల్లో కాషాయ జెండా ఎగరవేసిన దురందుడు కార్గిల్ పోరులో భారత సైనిక శక్తిని చాటిన ప్రజాసైనికుడు నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహా నాయకుడు దార్మనికతో అపరచానిక్యుడు,రాజకీయాల్లో భీష్మ పితామహుడు,అణువణువు దేశభక్తి తనువంత పేద ప్రజానురక్తి మంచితనమే తన శక్తి...జఠిల సమస్యను సైతం ఓర్పుగా పరిష్కరించే యుక్తి సుపరిపాలన దురందరుడు అందరూ అభిమానించే నిత్య చైతన్య తేజో భాస్కరుడు భారతరత్న,మాజీ భారత ప్రధాని అటల్ బీహారి వాజ్ పేయి గారి 100వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోనీ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు నంద గంగేష్ ఆధ్వర్యంలో వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్,జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ,పట్టణ ఉపాధ్యక్షులు కుడికాల మురళి,అయిలి సందీప్,ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు,కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు పూల హనుమంతు,జిల్లా నాయకులు మల్రెడ్డి నరసింహారెడ్డి,సీనియర్ నాయకులు పసుపునూరి వీరేశం,బూత్ అధ్యక్షులు పడమటి స్వామి,ఎలగందుల వెంకటేష్,కొమురయ్య,ఎగ్గిడి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

రాజపేట మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇంజ మహేష్

రాజాపేట,డిసెంబర్25(నిజంచెపుతాం) రాజాపేట మండలంలో క్రిస్మస్ పర్వదిన వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.కాల్వపల్లి కల్వరి చర్చిలో జరిగిన వేడుకల్లో ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి ఇంజ మహేష్ మాదిగ పాల్గొన్నారు. క్రైస్తవ సోదరి, సోదరులకు మహేష్ మేరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇంజ స్వామి,ఎంఎస్ఎఫ్ నాయకులు కోయ బాలరాజ్ మాదిగ,మంద భాను మాదిగ,ఇంజ నరేష్ మాదిగ,ఇంజ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నూతన చట్టాల పుస్తకాలు సామాజిక ఉద్యమకారులకు అందజేత

- రాపోలు భాస్కర్ సేవలను ప్రశంసించిన లింగంగౌడ్

మిర్యాలగూడ డిసెంబర్ 25 (నిజం న్యూస్)హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గారు తమ తల్లిదండ్రులు రాపోలు రాములు మరియు రామలక్ష్మీ జ్ఞాపకార్థం నూతన చట్టాల పుస్తకాలను సామాజిక ఉద్యమకారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, "రాపోలు భాస్కర్ గారు న్యాయరంగానికి చేసిన సేవలు మరచిపోలేనివి. వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సామాజిక ఉద్యమకారులకు, న్యాయవాదులకు నూతన చట్టాల పుస్తకాలు అందజేయడం అభినందనీయమైన పని. ఇది నూతన చట్టాల పట్ల అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుంది," అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. రాపోలు భాస్కర్ గారి సమాజ సేవను అందరూ ప్రశంసించారు.

భారతరత్న వాజ్ పేయి నీ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భారతదేశ దివంగత మాజీ ప్రధానీ భారతరత్న అటల్ బిహారీ వాజ్ పెయి నీ నేటి యువత మరియు రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆలేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పూజారి కుమార్ స్వామి గౌడ్ అన్నారు.మాజీ ప్రధాన మంత్రి వాజ్ పెయ్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాడు ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య పౌరుని నుండి దేశ ప్రధానిగా ఎదిగి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారు.దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ తలపెట్టిన క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఆర్ఎస్ఎస్ లో చేరి క్రమశిక్షణ తో మెలిగి భారతీయ జన సంఘ్ డాక్టర్ శ్యాంసుందర్ ముఖర్జీ నాయకత్వంలో పనిచేసి 1980లో భారతీయ జనతా పార్టీని స్థాపించిన ఘనత ఆయనదని కొనియాడారు.1996లో మొదటిసారిగా 13 రోజులు ప్రధానిగా ఉండి ఆ తరువాత 1998 లో 13 నెలలు ప్రధానిగా ఉండి అదేవిధంగా 1999 నుండి 2004 వరకు దేశ ప్రధానిగా విధులు నిర్వహించారు.ఈ సమయంలో భారత దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే అగ్రగామిగా నిలపడానికి ఎనలేని కృషి చేశారు.ఒక కవిగా రచయితగా అదేవిధంగా పత్రికా రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు.ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదే తరహాలో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.దేశాభివృద్ధి బీజేపీ తోటి సాధ్యమని తెలిపారు.అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్,మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు శేషత్వం అర్చన,ఓ బి సి మండల కార్యదర్శి అంకం రాజు,బూత్ అధ్యక్షులు అమరేందర్,సారయ్య,కృష్ణమూర్తి బైరి మహేందర్,గాజరాజు శంకర్,గిరిబోయిన పరుశరాములు కొత్తపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శతజయంతి వేడుకలు

చౌటుప్పల్,డిసెంబర్ 25(నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ ప్రథమ అధ్యక్షుడు, సుపరిపాలన యోధుడు,కవి,మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అనంతరం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో బిజెపి నాయకులు ర్యాలీ నిర్వహించారు.వర్తమాన రాజకీయాలకు దిశా నిర్దేశం చేసినటువంటి మహానాయకుడు అని వాజ్ పేయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్,గుజ్జుల సురేందర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకని మల్లేష్ యాదవ్,ముత్యాల భూపాలరెడ్డి,ఉడుగు యాదయ్య గౌడ్,దాసోజు బిక్షమాచారి,ఉడుగు వెంకటేశం గౌడ్,ఆలె చిరంజీవి,కైరంకొండ అశోక్,కట్ట కృష్ణ,దిండు భాస్కర్,ఉష్కాగుల నాగరాజు,మిరియాల రవి,కడవేరు పాండు,బడుగు కృష్ణ,బాతరాజు ప్రవీణ్,పొలముని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన జనయేత్రి ఫౌండేషన్

-పూరి గుడిసె దగ్ధం %-% ఆదుకుంటూ ముందుకు వచ్చిన జనయేత్రి ఫౌండేషన్

మిర్యాలగూడ డిసెంబర్ 25 (నిజం న్యూస్)నల్గొండ జిల్లా మిర్యాలగూడ గాంధీనగర్ 35వ వార్డుకు చెందిన దాసరి సతీష్, స్వప్న అనే నిరుపేద కుటుంబం షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఈ విషయం తెలుసుకున్న జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ వారి కుటుంబాన్ని పరామర్శించి, 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కొద్ది రోజుల తర్వాత వారికి ?20,000 ఆర్థిక సహాయం, స్టీల్ సామాన్లు జనయేత్రి ఫౌండేషన్ ఆఫీసులో అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరు మానవత దృక్పథంతో ఉండి, నిరుపేదలకి సహాయం చేయాలని కోరారు. జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ మా పిలుపు మేరకు ముందుకు రావడం అభినందనీయం" అన్నారు.పల్లె కిషోర్ కుమార్, నల్గొండ జిల్లా అధ్యక్షుడు, "నిరుపేదలకు అండగా నిలవడం చాలా అవసరం. ప్రతి ఒక్కరు సహాయం చేయాలి" అన్నారు.అహ్మద్ సార్, కైరళీ స్కూల్ కరస్పాండెంట్, "ఈ కుటుంబం దగ్ధం కావడం బాధాకరం. దాతలు ముందుకు రావాలి" అన్నారు.డాక్టర్ బాలాజీ నాయక్, "తాము కూడా సహాయం చేస్తామని" తెలిపారు.తాజ్ బాబా, "జనయేత్రి ఫౌండేషన్ ఎల్లప్పుడూ కులమతాలకు అతీతంగా సేవ చేస్తుందని" అభిప్రాయపడ్డారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్, "ప్రభుత్వం ఇంటి నిర్మాణం చేపట్టాలని" సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్, డాక్టర్ బాలాజీ, అహ్మద్ సార్, పల్లె కిషోర్ కుమార్, తాజ్ బాబా సహా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.సేవలో విశేషం చూపించిన జనయేత్రి ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు!

మిర్యాలగూడలో క్రిస్మస్ వేడుకల హరివిల్లు

- బత్తుల లక్ష్మారెడ్డి నాయకత్వంలో కేక్ కటింగ్

మిర్యాలగూడ డిసెంబర్ 25 (నిజం న్యూస్) మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత ఆనందోత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అందరూ ఏకమై భాగస్వామ్యం వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.కేక్ కటింగ్ అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "ప్రేమ, కరుణ, మానవత్వం పాఠాలు నేర్పిన యేసు క్రీస్తు జన్మదినం అందరికీ ఆనందాన్ని పంచుతుంది. ఈ వేడుకలను అన్ని మతాల ప్రజలతో కలిసి జరుపుకోవడం మిర్యాలగూడ సమాజం లోని సమైక్యతకు నిదర్శనం" అని అన్నారు.ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకునే విధంగా జరిగాయి. ప్రత్యేకంగా అన్ని మతాల ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం సత్సంగతిని చాటిచెప్పింది.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, వివిధ మతాలకు చెందిన ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు.

25వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 50 శాతం పూర్తి

-25వ వార్డు ఇన్‌చార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి

మిర్యాలగూడ డిసెంబర్ 25 (నిజం న్యూస్)మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డు సంతోష్ నగర్ కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా గత ఏడాది డిసెంబర్ నెలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను పరిశీలించేందుకు ఇంటింటి సర్వే బుధవారం ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి 25వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యం వహించారు. వార్డ్ ఆఫీసర్ సతీష్ తో కలసి, ఇంటింటికి వెళ్లి అర్హుల వివరాలను సేకరించి, వాటిని ఆన్లైన్లో నమోదు చేశారు.ఈ సర్వేలో కాలనీవాసులు పొదిళ్ల వినోద్, కేతావత్ భీమ్లా, నాయక్ సుదర్శన్, లక్ష్మీ దుర్గ, రమేష్, వెంకట్ రెడ్డి, ఒరుగంటి శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గోదాల జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ, "ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితా పూర్తయిన వెంటనే లబ్ధిదారులందరికీ ఇళ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటాం," అని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ప్రసాద్

యాదగిరిగుట్ట,డిసెంబర్25(నిజంచెపుతాం) నిరుపేద మృతురాలి కుటుంబానికి దాత ఆర్థిక సాయం అందజేశారు. యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామానికి చెందిన కటుకం లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా.పేదరికంతో ఇబ్బందులు పడుతున్న మృతురాలి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకుడు సుంకే ప్రసాద్ పరామర్శించి రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డొంకెన బాలరాజు, డొకెనగణేష్,పాండు,సిద్దిరాజు,రవి,శివానంద్,జ్ఞానేశ్వర్,శ్రీకాంత్ గౌడ్,శ్రీనుగౌడ్,ప్రవీణ్, సిద్ధులు, సుధాకర్,గణేష్,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పయ్ శత జయంతోత్సవం

- నివాళులు అర్పించిన బిజెపి పార్టీ మండల నాయకులు జర్పుల వినోద్

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్25 (నిజంచెపుతాం):భారత మాజీ ప్రధాని,భారతరత్న మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల నాయకులు జర్పుల వినోద్ అటల్ బిహారీ వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి,రాజు నాయక్,పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

ఏజేఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం

వలిగొండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) మండల కేంద్రానికి చెందిన గొలుసుల కొమురయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తన ఫౌండేషన్ సభ్యుల ద్వారా బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యుడు సాయి, వట్టిపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్,బిజెపి పార్టీల రి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు

చౌటుప్పల్,డిసెంబర్ 25(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షులు గిర్మటి నిరంజన్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బిజెపి నుండి దాసరి రామచంద్రం,కాంగ్రెస్ పార్టీ నుండి వర్ధం రాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నం లావణ్య మల్లేశం,గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి,యూత్ కమిటీ అధ్యక్షుడు యముడాల సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు,కార్మిక శాఖ ఉపాధ్యక్షులు ఎల్లంకి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు ముప్పిడి నరేందర్ గౌడ్,మాజీ వార్డ్ మెంబర్లు జంగం నవీన్,పిసాటి బాలమని రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి సామిడి బుచ్చిరెడ్డి. ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్,కోశాధికారి రాఘవేంద్ర చారి,యూత్ మాజీ అధ్యక్షులు గుడ్డేటి శ్రీకాంత్,జంగం సాయికిరణ్,సీనియర్ నాయకులు యమడాల మల్లేశం,శంకర్,ఎంగాలి రవీందర్ రెడ్డి,చిన్నం శ్రవణ్,బొనకుర్తి శ్రీనివాస్,పిశాటి మనోహర్,సామిడి బాల్ రెడ్డి,గుర్రం నరసింహ,దాసరి లింగయ్య,యూత్ కార్యదర్శులు సామిడి నరేందర్ రెడ్డి,చెరుకు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో రైతుల మేలుకోసం భూభారతి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 25,(నిజంచెపుతాం):గత ప్రభుత్వం ధరణి పోర్టల్తో రైతులను ముప్పు తిప్పలు పెట్టిందని,అధికారులు సైతం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని,రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి బుధవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని,రైతులు నిశ్చింతగా ఉండొచ్చని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి రైతులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన వెంకటస్వామి మెమోరియల్ పాండేషన్

మిర్యాలగూడ డిసెంబర్ 25 (నిజం న్యూస్) ఈ రోజు చర్చి రోడ్ వెజట స్వామి మెమోరియల్ పాండేషన్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ శుభ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఇండస్ట్రీస్ లిమిటెడ్ జిఎం శ్రీనివాస రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పౌండర్ కోడిరెక్క శౌరి, కాడొరెక్క రాజేందర్, కోడిరెక్క రవి, కోడిరెక్క నూతన్ కుమార్, నూనె రాజారత్నం, ఇంద్రకుమార్, కిరణ్ కుమార్, చైర్మన్ కోడిరెక్క ఇళయ రాజా తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలో వృద్ధుల్కైనవారు, పిల్లలు, కుటుంబాలు ఆనందంగా పాల్గొని తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠా పట్టివేత

చౌటుప్పల్,డిసెంబర్ 25(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ తెలిపారు.సీఐ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తమకు అందిన సమాచారం మేరకు చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండ్ లో రాత్రి 7:30 గంటలకు తనిఖీలు నిర్వహించగా ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని వారి లగేజ్ ను సోదాలు చేయగా అందులో 14 కిలోల గంజాయి పట్టుబడిందన్నారు. గంజాయి రవాణా చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చెల్లూరి నాగ వెంకట కృష్ణవేణి ఆలియాస్ దేవి అలియాస్ శ్రీదేవి,అడ్డూరి ప్రసాద్,కిమిడి ప్రశాంత్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం నుండి హైదరాబాదుకు రవాణా చేస్తూ చౌటుప్పల్ ఆర్టీసీ బస్టాండులో పట్టుపడ్డారన్నారు.వారి నుంచి 14 కిలోల గంజాయి,మూడు సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు డిసెంబర్ 25 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ నిర్వాహకులు కమలాకర్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి విద్యార్థుల భవిష్యత్తుకు పూల పాన్పు వేసే దిశలో భాగంగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం నాడు ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బిర్ల ఐలయ్య విజన్ వివేకానంద కోచింగ్ సెంటర్ బ్రోచర్ ను ఆవిష్కరించారు.వారితో పాటు భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ,మాజీ ఎం.పీ.పీ గందమల్ల అశోక్,ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఎజాస్,తుంగ కుమార్ తదితరులు ఉన్నారు.

గౌరాయపల్లిలో ఘనంగా వాజ్ పేయి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట,డిసెంబర్25(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట గౌరాయపల్లి గ్రామంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. 1981లో వాజ్ పేయి బీజేపీ జాతీయ అధ్యక్షుడు హోదాలో గౌరాయపల్లి గ్రామపంచాయతీ భవనము ప్రారంభోత్సవం చేశారు. ఒక మారుమూల గ్రామానికి దేశానికి ప్రధానమంత్రిగా సేవలందించిన వాజ్ పేయి రావడం గ్రామ ప్రజలు గొప్పగా చెప్పుకుంటారు. 1981 లో ప్రారంభించిన గ్రామపంచాయతీ శిలాఫలకానికి పూలమాలవేసి,కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదగుట్ట బీజేపీ మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యనారాయణ,బూత్ అధ్యక్షులు బరిగే యాకూబ్,నల్ల పోశెట్టి,భోగ ఉదయ్ కుమార్,భోగ విష్ణు,రాజు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహాలు, పడి, అభిషేక పాత్రల బహూకరణ...

తుర్కపల్లి, డిసెంబర్ 25(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి ముఖ్యమంత్రి చీఫ్ పిఆర్వో బోరెడ్డి అయోధ్య రెడ్డి, అతని సోదరుడు బోరెడ్డి ఉపేందర్ రెడ్డి లు అయ్యప్ప సన్నిధానానికి శ్రీ గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి విగ్రహాలను, పడి, అభిషేక పాత్రలను వారి తండ్రి బోరెడ్డి సత్తిరెడ్డి జ్ఞాపకార్థం బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో, సిరి సంపదలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి రామారావు, పత్తిపాటి ఆనంద్, బోడ నవీన్ కుమార్, కట్కూరి రాజు, పుట్ట ఆంజనేయులు ,మడిగే వెంకటస్వామి, పల్లె నరేష్ ,బండారి కనకరాజు, పాముల బాలకృష్ణ, కొడపాక నరసింహ, సాగర్ల పరమేష్, ఆదిమూలం రాజేష్, వేముల మల్లేష్, రాసాల ఐలేష్, బొల్లారం రవి ,వంగాల ఉదయ్, సాయికిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

అంబిటస్ ది స్కూల్లో ఘనంగా కార్నివాల్ సెలబ్రేషన్స్..

- అంబిటస్ విద్యాసంస్థల చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి

చౌటుప్పల్,డిసెంబర్ 25(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని అంబిటస్ ది స్కూల్లో 2024 డిసెంబర్ 24న కార్నివాల్ సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్నివాల్ ఈవెంట్ ల ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి ఈవెంట్ లు దోహదపడతాయని అన్నారు.ఈ ఈవెంట్ లో విద్యార్థులు ఫుడ్, హ్యాండ్ క్రాఫ్ట్,విజ్ఞాన శాస్త్రాలను ప్రదర్శించే అకాడమిక్ స్టాల్స్ని ఏర్పాటుచేసి వాటి గురించి చక్కగా వివరించారనీ అన్నారు.ఇవి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సృజనాత్మకతతో నిండాయి అన్నారు. పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గేమ్ జోన్లో చిన్నారులు ఆటలాడుతూ సందడి చేశారని తెలిపారు.డాన్స్ ఫ్లోర్,క్యాంపైర్ వంటివి కార్నివాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మ్యూజికల్ డాన్స్ ఫ్లోర్ లో బ్రేక్ డ్యాన్స్లో పాల్గొని విద్యార్థులు ఆనందంగా గడిపారని అన్నారు.ఈ గ్రాండ్ కార్నివాల్ కేవలం పండుగ వేడుక కంటే ఎక్కువగా కమ్యూనిటీ బాండింగ్,ఓవరాల్ డెవలప్మెంట్ విషయంలో విద్యార్థులకు అధికంగా ఉపయోగపడిందని అన్నారు.ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులను, ఈవెంట్ విజయవంతానికి కృషి చేసిన స్కూల్ సిబ్బందిని చైర్మన్ జైపాల్ రెడ్డి అభినందించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ... అంబిటస్ స్కూల్ ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే విద్యార్థులకు విద్యతోపాటు స్పోర్ట్స్,కార్నివాల్ లాంటి ఈవెంట్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని వాజ్పేయి జయంతి వేడుకలు...

తుర్కపల్లి, డిసెంబర్ 25(నిజం చెపుతాం) : మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న గ్రహీత, డాక్టర్ అటల్ బిహారి వాజ్పేయి 100వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం పలు హాస్పిటల్ లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్, జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, ఆకుల రమేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల భాస్కర్, మండల అధికార ప్రతినిధి కందుకూరి వేణు ,బూత్ అధ్యక్షులు ఆకుల భాస్కర్ ,ఏషబోయిన నాగరాజు, భాను, లక్ష్మీ నరసయ్య, విక్రం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారతదేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి

చందుర్తి డిసెంబర్ 25(నిజం న్యూస్): బీజేపీ సీనియర్ నాయకులు, భారత దేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయ్ శత జయంతి సందర్భంగా చందుర్తి మండలకేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అయన జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాకేష్ మాట్లాడుతూ..... భారత రాజకీయ వ్యవస్థలో ప్రతిపక్షాల మన్ననలు కూడా పొందిన ఏకైక నాయకుడు వాజపేయ్ అని, అవిశ్వాస తీర్మానం పెట్టినపుడు ప్రధాని పదవి పోతుందని తెలిసినా కూడా, కేవలం ఒకేఒక్క ఓటుతో ప్రధాని పీఠం కోల్పోయాడు గానీ, ఒక్క ఓటు కూడా అక్రమంగా ప్రభావితం చేయలేదు. పెళ్లికూడా చేసుకోకుండా భారతవని సేవచేసిన దర్శనికుడు అటల్ జీ అని, అటువంటి నాయకుని గురించి నేటి తరానికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మోతుకూపల్లి గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శిలు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పెరుక గంగరాజు, చింతకుంట సాగర్, కూతురు మహేందర్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, పెరుక రంజిత్, పోవారి మహేష్, మేడిశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నాయకత్వం ముసుగులో దళారితనం చెసిర్రు

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి:

తంగళ్లపల్లి, డిసెంబర్ 25, (నిజం చెపుతాం)తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆదర్శ క్లబ్ నూతన భవన ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ తో కలిసి పాల్గొని మాట్లాడిన కేకే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 ఎకరాల ఎకరాల భూమిని ఉంటే ఇంటిగ్రేటెడ్ స్కూల్ వచ్చేది భూమి లేకనే రాలేదు, మండలంలో ఉన్న ప్రభుత్వ భూమిని గత బీఆర్ఎస్ లీడర్లు అందిన కాడికి దోచుకుంటూ పోయుర్రు పేదల భూములను రాబందుల్లాగా వాళ్ళ ఖాతాల్లోకి వేసుకున్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, అక్రమ భూదంధాలు విచ్చలవిడిగా పెరిగినాయని అన్నారు. ఎక్కువగా భూదోపిడి తంగళ్ళపల్లి మండలంలోనే జరిగిందని, పేదవాడి నోటికాడ బుక్కను ఎత్తుకు పోయి కోట్లకు పడగలెత్తి ఎరు భూ పంపిణీ చేసింది, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ, అదే రకంగా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తున్నా మని, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు ప్రభుత్వ భూముల సర్వేకు శ్రీకారం చుట్టారని, ప్రభుత్వ భూములను తీసుకున్నట్లయితే ప్రభుత్వ పథకాలను ఇంప్లిమెంట్ చేయడానికి వీలుంటుందని, గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ నాయకులు, చట్టాలను తమ చుట్టలుగా మార్చుకొని ప్రభుత్వ భూములను దోచుకున్నారన్నారు. లావని, అసెన్డ్ భూములన్నీ బీఆర్ఎస్ పెద్దల ఖాతాల్లోకి వెళ్ళాయి.రైతు బంధు డబ్బులను రాబందుల్లా దోచుకున్నారుకాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా ఉంటుందని అన్నారు.

కుప్పగండ్లలో ఘనంగా శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ...

వెల్దండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) వెల్దండ మండలం కుప్పగండ్ల గ్రామంలో ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు మట్ట పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి 100వ జయంతిని సుపరిపాలన దినోత్సవంగా అటల్ బిహారీ వాజ్పేయి విగ్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో మంత్రి చంద్రశేఖర్ జీ, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ప్రేమందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహానికి పూల మాలలు సమర్పించారు. అనంతరంలైన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. బిజెపి శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేఖర్ రెడ్డి, కురుమిద్ద యాదగిరి, బండల రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, శారదమ్మ, జంగయ్య, బాలస్వామి, శశిధర్ రెడ్డి, రామస్వామి గౌడ్, విష్ణు గౌడ్, మహేష్ బిజెపి కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

మహాగణంగా గోదాదేవికి కుంకుమ పూజ

చందుర్తి డిసెంబర్ 25(నిజం న్యూస్): ధనుర్మాసం పురస్కరించుకొని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని తిరుమల తిరుపతి ప్రతిరూపంగా కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 16 నుండి జనవరి 14 వరకు ఆలయంలో ధనుర్మాసం పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు కందాలై వెంకటరమణ చారి ఆధ్వర్యంలో ప్రతిరోజు తెల్లవారుజామున శ్రీ గోదాదేవి అమ్మవారికి కుంకుమ పూజ విష్ణు నామ పారాయణం నిర్వహిస్తున్నారు. జనవరి 14వ తేదీన భోగి పండుగ రోజున శ్రీ వెంకటేశ్వర స్వామి వారి. గోదారంగా నదుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆల అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, మహిళ

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..

చందుర్తి డిసెంబర్ 25(నిజం న్యూస్): చందుర్తి మండలం మూడపల్లి, ఎనగల్ గ్రామాల్లో సి ఎస్ ఐ చర్చ్, గాస్పెల్ ప్రేయర్ హాల్ నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు.. భారత దేశం సర్వ మతాల సమ్మేళనమని అన్నారు. ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు.. ఈ సందర్భంగా ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు..

నాగం తిరుపతి రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన డీఎన్ఆర్

- ధ్యారా పోగు నాగరాజు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 25 (నిజం చెపుతాం)విజన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్. నాగం తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి యువ నాయకులు డి.నాగరాజు మాట్లాడుతూ నాగం తిరుపతిరెడ్డి, ఆయురారోగ్యాలతో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని రాజకీయంగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉన్నత పదవులు పొందాలని.ప్రజలకు మరింత సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అందరిని ఆప్యాయతంగా పలకరించే మంచి మనసున్న నాయకుడు నాగం తిరుపతిరెడ్డి. నేడు హైదరాబాదులో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

వెల్దండ లో ఘనంగాక్రిస్మస్ వేడుకలు

వెల్దండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) వెల్దండ మండలం గుండాల గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్మించారు. ఎంబి బేత్లెం చర్చి లో సంఘ కాపరి పాస్టర్ జోసెఫ్ ఆధ్వర్యంలో యేసు క్రీస్తు జనన విధం గురించి బైబిల్ లోనీ వాక్యము సారంగా బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘస్తులు శ్యామ్ సన్, పీటర్,మున్న, దావీదు,యాదగిరి, రవికుమార్, ప్రసాద్, డేవిడ్,పవిత్ర కుమార్,ప్రభు కిరణ్,ప్రశాంత్ రాజ్,తేజ, మణెమ్మ, సంధ్య, వెంకటమ్మ, బాలకిస్టమ్మ,మీనా తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

పేదలకు వరం లాంటిది ముఖ్యమంత్రి సహాయ నిధి.... కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీకీ చెందిన గంగాపురం యాదగిరికి ముఖ్యమంత్రి సహాయనిధి క్రి%శీ%ద మంజూరు అయిన 19వేల రూపాయల చెక్కును బుధవారం ఉదయం కల్వకుర్తి లో ఎమ్మెల్యే అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ, ఆంజనేయులు, అనిల్ కుమార్, విజయ్ రాథోడ్, రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై డేగ కన్ను

దోర్నకల్ నియోజకవర్గం ఇన్చార్జి మరిపెడ డిసెంబర్ 25 నిజం న్యూస్ ఇసుక అక్రమ రవాణా పై డేగ కన్ను ఉంటుందని ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని మరిపెడ తహశీల్దార్ సైదులు హెచ్చరించారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో స్థానిక ఎస్సై సతీష్, నరసింహుల పేట ఎమ్మార్వో నాగరాజులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పట్టణాల్లో, గ్రామాల్లో ఏదైనా నిర్మాణ అవసరాలు వుంటే సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రటరీ, ఇందిరమ్మ ఇల్లులు ఐతే ఏఈ లను సంప్రదించి ఎన్ని ట్రిప్పుల ఇసుక అవసరమో దరఖాస్తు చేసుకోవాలని అనుమతులు వచ్చాకే ఇసుకను తరలించాలని, అనుమతుల మాటున అక్రమ దందాకు తేరలేపితే ట్రాక్టర్ డ్రైవర్, యజమాని పై కేసులు తప్పవన్నారు.రాత్రులు ఇసుక అక్రమ రవాణా చేస్తూ దంపులు చేస్తున్నారని అటువంటివి ఏమన్నా ఉన్న మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఎమ్మార్వో కోరారు. అక్రమ రవాణా జరుగుతుంటే అడ్డుకునే అధికారుల పై దాడులకు తెగబడుతున్నారని అటువంటి వారిపై గట్టి చర్యలు ఉంటాయని తానంచర్లలో ఓ వీఆర్ఏ పై జరిగిన దాడి ఘటనను ఉదహరించారు. దాడి చేసిన వారు కటకటాల పాలయ్యారని గుర్తు చేశారు. రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవర్లు, సరైన పత్రాలు లేకుండా రోడ్డు ఎక్కిన ట్రాక్టర్ల పై చర్యలు తప్పవు అని అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు తప్పక సహాయ సహకారాలు అందిస్తామని మరిపెడ ఎస్సై సతీష్ తెలిపారు

కళ్యాణ లక్ష్మి ,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 25. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో.. బుధవారం రోజున, అంతర్గామా మండలోని వివిధ గ్రామాలకు చెందిన, 9 మందికి కళ్యాణ లక్ష్మి, షాది ముభారఖ్ లబ్ధిదారులకు,రూ. 9లక్షల 10,44 విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో, మరియు అధికారులతో కలిసి పంపిణీ చేసిన, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు,రాజ్ ఠాకూర్ ఠాగూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఠాగూర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక,పాలకుర్తి మండలం సంబంధించి 2వ సారి కల్యాణ లక్ష్మి %ఉ% షాది ముబారక్ చెక్కులను పంపిణి చేయడం జరుగుతుందని,అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం.. ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే,6 గ్యారంటీలను దశల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ 10 లక్షలు,500 రూ.గ్యాస్, ఇవ్వడం జరుగుతుంది.బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే "ముందు ఒక్కసారి ఆలోచించాలని,గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని,మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా.. రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు,ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని,ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే 500 రూ.ల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ఆంతర్గం మండల తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ పర్వదిన వేడుకలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 25: భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో మంగళవారం రోజున ముందస్తు జీసస్ జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో మేరీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మేరీమాత, ఏంజెల్ మరియు శాంటా క్లాజ్ వేషధారణలో విచ్చేసి క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ జీసస్ లోక రక్షకుడు అని, అతని కృప కటాక్షాలు ఎల్లవేళలా మనపై ఉండాలని, అతను చూపిన మార్గం ఎంతోమందికి ఆదర్శ ప్రాయమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.విద్యార్థులను వివిధ వేషధారణలో అలంకరించి, పాఠశాలకు పంపించినటువంటి గౌరవ తల్లిదండ్రులందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామగుండం డిసెంబర్ 25. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా.. యేసు క్రీస్తు రాక గురించి,ఆయన జీవిత విశేషాల గురించి చిన్నారులచే వివిధ సన్నివేశాలతోవివరింపచేశారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు,రకరకాలప్రదర్శనలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ...లోక రక్షణ కొరకు ఏసు ప్రభువు జన్మించి,ఎన్నో గొప్ప కార్యాలు చేసి,పాపములు చేసిన వారిని క్షమించి,వారికి సన్మార్గాలను నేర్పిన గొప్ప కరుణామయుడు అని కొనియాడారు. తదనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు,పాఠశాల డీన్,శ్యామ్,కిరణ్

నిజం చెపుతాం. రామగుండం డిసెంబర్ 25.ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ ప్రభువు అయిన ఏసుక్రీస్తు వారి జన్మదిన సందర్భంగా.. స్థానిక గౌతమి నగర్ గ్లోరియస్ చర్చ్ లో నిరక్షన్ పాస్టర్ మేరి అక్క ఆధ్వర్యంలో... క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా భవిష్యత్ తరాల బాగుకోసం ముందు చూపుతో పని చేస్తూ, రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖనిలో స్కిల్ డెవలప్మెంట్ హబ్ మరియు మెడికల్ కాలేజీలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసి,మెడికల్ హబ్ గా తీర్చిదిద్దుతూ.. అదేవిధంగా మూసివేత దశలో ఉన్న, బి థర్మల్ పవర్ ప్లాంట్ ను, నూతన నిర్మాణం కోసం,పట్టుబట్టి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రిని ఒప్పించి, భవిష్యత్ తరాల జీవనోపాధికి బాటలు వేస్తూ.. రామగుండం నియోజకవర్గంలోని రెండు మండలాలకు, పారిశ్రామిక ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల రైతులకు ఉపయోగపడే విధంగా ,బండల వాగు నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తూ,మూతబడిన మేడిపల్లి ఓసిపి స్థలంలో జల విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేస్తూ, ముందుకు సాగుతుంది. రామగుండం నియోజకవర్గం కుటుంబ సభ్యులకు ఆ ఇంఛార్జి లు, స్రవంతి,తాస్లీం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నిజం చెపుతా%శీ%. రామగుండం డిసెంబర్ 25. ప్రపంచం లోనే అతి పెద్ద పండుగ, ప్రభుయిన యేసు క్రీస్తు జన్మదిన సందర్భంగా స్థానిక సి ఎస్ ఐ సెయింట్ పాల్స్ చర్చ్, సంగ కాపరి రేవ్ లక్ష్మణ్,జాకబ్ ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలో.. కాంగ్రెస్ పార్టీ నాయకులు మెంటం ఉదయరాజ్ ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథిగా.. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ప్రార్థనలో పాల్గొని క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, ఏసుప్రభువు ఆశీస్సులతో ఈ రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 25: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం నాడు సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ కనుక రత్నం మాట్లాడుతూ.. ఏసుప్రభువు శాంతి కోసం పరితపించిన వాడని, ప్రేమ తత్వంతో అంత కలిసిమెలిసి ఉండాలని ఆయన జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని కొనియాడారు. మనుషుల మధ్య ప్రేమతత్వంతో అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని, శాంతి స్వరూపుడు ఏసుప్రభు చూపిన మార్గంలో మనమంతా నడవాలని హితబోధ చేశారు. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో సంఘ సెక్రటరీ దుప్పటి మెగిలి,ట్రెజరర్ ఎం.రవికుమార్, స్టీవార్డ్ ఇమ్మానియేల్, స్త్రీల మైత్రి సెక్రెటరీ ఎం సంకీర్తన, కమిటీ సభ్యులు,సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ప్రతినిధి డిసెంబర్ 25 నిజం చెప్పుతా%శీ% గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గార్దెపల్లి లో క్రిస్మస్ పర్వదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ యేసుక్రీస్తు ఆయురారోగ్యాలు ప్రసాదించి తను చేపట్టిన పనులన్నీ విజయవంతంగా పూర్తి అయ్యేలా ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి భద్రం రాజిరెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఆసిఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

చెన్నారావుపేట రిపోర్టర్ డిసెంబర్ 25 (నిజం చెపుతాము)

ప్రపంచంలో అత్యధిక మంది ప్రజలు అన్ని దేశాలలో జరుపుకునే పండుగ క్రిస్మస్ పర్వదినం అని నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి అన్నారు.ఈరోజు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చెన్నారావుపేట తిమ్మారాయినీపాడ్ గ్రామంలో పునీత్ రాయప్ప బోధన పీఠం దేవాలయం చర్చ్ లో క్రిస్మస్ వేడుకలలో నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని,నర్సంపేట నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర

కార్యక్రమానికి సంఘ పాస్టర్ అబ్రహం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. పాస్టర్ అబ్రహం మాట్లాడుతూ జీసస్ జన్మదిన పర్వదినాన్ని పురస్కరించుకొని మేరీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. క్రీస్తు అంటే క్రీస్తును ఆరాధించడమే అని అర్థం క్రీస్తు అంటే అభిషేకుడు క్రిస్మస్ అంటే ఆరాధన అభి శక్తుడని ఆరాధించడం అనేదే క్రిస్మస్ పరమార్థం క్రీస్తు జననం వల్ల రెండు అపూర్వ ఘట్టాలు మానవ చరిత్రలో ఆవిష్కరించాయి అన్నారు. ప్రేమ ఆప్యాయతను పెంచు శాంతిని పంచు అంటూ పాపాల నుంచి ప్రజలను విముక్తి చేయడానికి జన్మించిన క్రీస్తు ఆ ప్రజల కోసమే ముళ్ళ కిరీటాన్ని ధరించి సిలువపై రక్తం చెల్లించాడు నాకోసం విడవకండి మీకోసం మీ పిల్ల కోసం ఎటువంటి చివరి క్షణం లోను చెప్పిన ఏసుక్రీస్తు జననం గురించి చెప్పడం జరిగింది

మహాదేవపూర్ (భూపాలపల్లి) డిసెంబర్ 25 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, రాపెల్లికోట మరియు బెగ్లూర్ గ్రామాలలో యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాల లో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ – శ్రీనివాస్ , మంత్రి రాజు మరియు రెండు గ్రామాల పెద్దలు, స్థానిక గ్రామస్తులు ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రజలందరిపై ఏసుప్రభు ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆ ప్రభువును కోరుకుంటున్నాను అన్నారు.ప్రపంచ శాంతికై ఏసుప్రభు బోధనలు చేశారని ప్రజలు శాంతియుత మార్గంలో పయనించాలని అన్నారు.అనంతరం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్లు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు విద్యార్థి సంఘం నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 25(నిజం చెపుతాము)

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చెన్నారావుపేట ,నెక్కొండ మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ ప్రేమ క్షమా సహనం దాతృత్వం త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని తద్వారా మానవాళిని సత్య పదం వైపు నడిపించేలా ఏస్తుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు మానవత్వానికి చెడు నుండి మంచికి దురాశ నుండి దాతృత్వం త్యాగాలకు జీసస్ బాటలు వేశారని ఆయన తెలిపారు క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని కోరుకుంటున్నాను అన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు సంఘీభావం తెలిపిన సీతారాం నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25 ,(నిజం న్యూస్).స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరుగుతున్నటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం సమ్మెకి మద్దతు పలికిన మాజీ ఎంపీ సీతారాం నాయక్. మాజీ పార్లమెంట్ మెంబర్ సీతారాం నాయక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పివిస్మరించాయి. ఆ తరుణంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షునిగా ఉన్నటువంటి ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థ చాలా కీలకమైనది. ఉన్నత చదువులు చదివినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులకి గవర్నమెంట్ ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారానే రిక్రూట్ అయ్యారు. కాబట్టి ఎలాంటి రాజకీయ భేష్యాజాలకు పోకుండా మీరు ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులని న్యాయం చేయండి. స్మృతి ఇరాన్ పార్లమెంటులో చెప్పారు. సమగ్ర శిక్ష ఉద్యోగులని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రెగ్యులర్ చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సినటువంటి ఒక వాటాను ప్రతి సంవత్సరం చెల్లిస్తుంది. మిగతా కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వమే చూసుకొని మీరు ఇచ్చినటువంటి మాట ప్రకారం అక్కడున్నటువంటి పరిస్థితులకు అనుగుణంగా రెగ్యులర్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా బిజెపి అధ్యక్షులు కార్యవర్గం సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న జిల్లాలోని 16 కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల ఎస్వోలు మరియు వివిధ విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

గోదావరి జలాల ద్వారా ములుగు నియోజకవర్గాన్ని షష్యశామలం చేస్తాం.. రైతును రాజు చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యం..మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు పంపు హౌస్ నుండి గోదావరి జలాలు జంగాల పల్లి బంజరు చెరువుకు నీటిని విడుదల చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్షం మూలన ములుగు నియోజక వర్గానికి చుక్క నీరు ఇవ్వకుండా సిద్దిపేట సిరిసిల్లకు నీళ్లను తరలించుకుపోయారు అని మంత్ర సీతక్క అన్నారురాబోయే రోజుల్లో ములుగు పంపు హౌస్ నుండి కొత్త గూడ గంగారాం మండలాలకు గోదావరి జలాలు అందించి ఆ రైతాంగాన్ని ఆదుకుంటామని రెండు పాటలకు నీళ్లను అందిస్తామని త్వరలోనే పంపు హౌస్ నుండి కాశిం దేవిపేట మీదిగా కేనాయిల్ ద్వారా లక్నవరం కు నీళ్లను పంపింగ్ చేసుకోవడం జరుగుతుంది అని రైతులను రాజులుగా చెయ్యడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బాణోత్ రవి చందర్ తో పాటు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

- టీఎస్ మిస్స జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్.

- జిల్లా ప్రధాన కార్యదర్శి అసద్ మొయినుద్దీన్.

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కేంద్రంలోని టీఎస్ మిస్స కార్యాలయం లో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా టీఎస్ మిస్స రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగింది .ఇట్టి కార్యక్రమానికి 9 మండలాలకు చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ ,ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి మైనారిటీ సోదర,సోదరీమణులు వచ్చి వారి యొక్క సమస్యలు వివరించి ,భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నిక 35 మందితో ఏర్పాటు చేయడం జరిగింది. నూతనంగా సయ్యద్ ఖాలీద్ హుస్సేన్ గౌరవ అధ్యక్షులు, సయ్యద్ ష ఫైసల్ హుస్సేన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎండి రఫీక్ అడ్వైజర్ ,ఎండి లాల్ మహమ్మద్ జిల్లా అధ్యక్షులు, ఎండి మక్బూల్ పాషా జనరల్ సెక్రెటరీ, సయ్యద్ అసద్ మొయినుద్దీన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ, ఎండి తాజుద్దీన్ ట్రెజరర్, ఎండి నయీముద్దీన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ఎండి నదీమ్ ఖాన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ హర్షద్ వైస్ ప్రెసిడెంట్, ఎండి యూసుఫ్ పాషా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఆసరా సుల్తానా వైస్ ప్రెసిడెంట్ , జీనత్ సుల్తానా సెక్రెటరీ, ఎండి అబ్దుల్ రహీం ఆర్గనైజేషన్ సెక్రెటరీ, లతోపాటు మిగతా వారిని ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షులు లాల్ మహమ్మద్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ సమావేశంలో తొమ్మిది మండలాల చెందిన ముస్లిం మైనార్టీ ఉద్యోగ, ఉపాధ్యాయులు వివిధ శాఖలలో పనిచేస్తున్నటువంటి అధికారులు పాల్గొనడం జరిగింది.

క్యూ లైన్లు పై షెడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

ఏటూరునాగారం (మేడారం) డిసెంబర్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో మినీ మేడారం జాతర దృశ్య సమ్మక్క సారలమ్మ పూజరులతో సమావేశం అయిన మంత్రి వర్యులు సీతక్క రాబోయే పెద్ద జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు సిద్ధం చేయాలిశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర గొప్పతనాన్ని కాపాడుకోవాలి మేడారం ప్రజలు పరిసరాల చుట్టూ చెట్లను నాటాలి – మేడారం జాతర విజయవంతం లో పూజారులు,ప్రజలు భాగస్వామ్యం కావాలి– మేడారం వచ్చిపోయే భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం– 2.80 లక్షలతో పీవీఐపీ దారిని శంకుస్థాపన చేయడం జరిగింది – క్యూ లైన్ పై షెడ్డుల నిర్మాణం కోసం 3 కోట్ల 8 లక్షల రూపాయల తో నిర్మాణం భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నాం వీరవనితలు సమ్మక్క సారలమ్మ లకు 800 యేండ్ల నాటి చరిత్ర ఉందిజంపన్న వాగు నుండి జాతర గద్దల వరకు రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైట్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క చరిత్ర గలిగిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు యూనోస్కో గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది

ఎమ్మెల్యే వివేకానంద ఆరోపణలు అర్ధ రహితం...

తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్

తెలంగాణ మత్స్య పారిశ్రమమిక సహకార సంఘాల సమస్య చైర్మన్ ను దొడ్డి దారిన నియమించారని, శాసనసభ్యులు కేపీ వివేకానంద విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి కూర్చోమంటే కూర్చుని, నిలబడంటే నిలబడే వ్యక్తిని చైర్మన్ గా నియమించారని ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని, తెలంగాణ ఫిషర్మెన్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర అధికార ప్రతినిధి గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించరు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో అయనమాట్లాడుతూ,మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల సమైక్య చైర్మన్ మెట్టు సాయికుమార్ కాంగ్రెస్ పార్టీలో నిక్కచ్చితమైన కార్యకర్తగా పని చేస్తూ నాయకుడుగా ఎదిగిన విషయాన్ని ఇక్కడ గుర్తుచేశారు . అది చూచి ఓరువలేకనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు. మీ పార్టీ నియమిస్తే మంచి మార్గం.! కాంగ్రెస్ పార్టీ నియమిస్తే దొంగ మార్గమా.!! ఎమ్మెల్యే, 9 సంవత్సరాలు అధికారం లో ఉన్నప్పుడు మరి మీరు మత్స్యకారుల శ్రేయస్సు కోరేవారు ఎన్నికలు ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పిట్టల రవీందర్ ను , జివో. ఆర్ టి, 45 తేదీ 16 మే 2023న నియమించినది, మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాదా, మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు నియామకం చేయవచ్చు, అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి నియామకం చేస్తే తప్పు కనిపిస్తుందా, మీరు విమర్శిస్తారు. ఇప్పుడు మీకు ఎన్నికలు గుర్తుకు వస్తాయి, మరి మీరు అధికారంలో ఉన్నప్పుడు ఇదే ఎన్నికల ద్వారా ఎందుకు నియామకం చేయలేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాల వరకు ఆ పదవి ఖాళీగా ఉంది. మరి 9 సంవత్సరాల లో మీరు ఎందుకు ఎన్నికలు నిర్వహించకుండా పిట్టల రవీందర్ ని నియమించారు. అనేది ప్రశ్నిస్తున్నాం. అంటే మీరు చేస్తే న్యాయం. మేము చేస్తే విమర్శలా?. ఇది ఎక్కడి నీతి అని ఎంఎల్ ఎమ్మెల్యే ని నిలదీశారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ మత్స్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తాం అని నిండు శాసనసభలో ప్రకటించిన నాటి ముఖ్యమంత్రి మరి దానిని ఎందుకు ఏర్పాటు చేయలేదు. పిట్టల రవీందర్ ముదిరాజును మత్స్య అభివృద్ధి సంస్థకు చైర్మన్ గా నియమిస్తామని చెప్పి ఫెడరేషన్ చైర్మన్ గా ఎందుకు నియమించారు. ఒక్కసారి మీరు చెప్పవలసిన బాధ్యత ఉంది.2015 లో అప్పటి ముఖ్య మంత్రి చంద్రశేఖర రావు అసెంబ్లీ సాక్షిగా గుక్కతిప్పుకోకుండా గంటన్నర పాటు సుదీర్ఘ ఉపన్యాసం ఇచ్చి, మత్స్య అభివృద్ధి సంస్థ ద్వారానే మత్స్యకారుల సంక్షేమానికి సరైన మార్గమని చెప్పి, మరి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన దాన్ని నాటి ముఖ్యమంత్రి దానిని గాలికి వదిలి వేసినది వివేకానంద గుర్తిస్తే మంచిది. నాడు కెసిఆర్ మాటలు విన్న మత్స్యకారులు ఊహల్లో తేలి పోయినారు, మత్స్య అభివృద్ధి సంస్థ వస్తుంది దాని ద్వారా మా జీవితాలలో మార్పు వస్తుందని కళలు కన్నా దానిని నియామకము చేయకుండా, దాని ఊసే ఎత్తకుండా 9 సంవత్సరాలు గాలికి వదిలివేసిన విషయం రాష్ట్రంలోని మత్స్యకారులు అందరు మర్చిపోలేదు. అసెంబ్లీ సాక్షిగా నాటి ముఖ్యమంత్రి చెప్పిన మాటలను గాలికి వదిలేసి, అభివృద్ధి సంస్థను అటుకు ఎక్కించిన వాస్తవం కాదా?. అని ప్రశ్నించరు. మీ పార్టీ అధినాయకుడు నాటి సీఎం చేసిన మరో నిర్వాకం మీకు తెలియజేస్తున్నాము.2019 డిసెంబర్ 30న స్వయంగా ముఖ్యమంత్రి పిట్టల రవీందర్ ని ప్రగతిభవానికి పిలిపించి మత్స్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నాము. దానికి చైర్మన్ గా పిట్టల రవీందర్ ను నియమించడం జరుగుతుందని చెప్పి, రెండు మూడు గంటలు దానిపై చర్చ జరిపి అక్కడి నుండి నేరుగా కరీంనగర్ కు వెళ్లి కరీంనగర్ లో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటిస్తామని చెప్పి కరీంనగర్ వెళ్లిన తర్వాత దానిని పట్టించుకోకుండా ప్రకటించకుండా గాలికి వదిలివేసిన విషయం నిజం కాదా వివేకానంద. రాష్ట్రంలో మత్స్యకారులైన గంగపుత్రులు, ముదిరాజులు అధిక శాతం ఉన్నందున వారి మన్ననలు పొందేందుకు మాత్రమే మీరు ఈ విమర్శలు చేయడం జరిగిందనేది నిజం.మత్స్య అభివృద్ధి సంస్థ విధి విధానాలను నాటి రాజ్యసభ సభ్యులు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ సమక్షంలో ఢిల్లీలో కొందరు అధికారులతో కలిసి పిట్టల రవీందర్ లు విధి విధానాలు తయారు చేసి దానిని నాటి ముఖ్యమంత్రికి ఇచ్చి ముఖ్యమంత్రి త్వరలో ఏర్పాటు చేస్తానని చెప్పి మాట దాటి వేసినది వాస్తవం కదా?మత్స్య అభివృద్ధి సంస్థను 13 మందితో తయారుచేసి అందులో ఇద్దరు అధికారులు 11 మందిలో చైర్మన్, వైస్ చైర్మన్ మిగిలిన 9 మంది డైరెక్టర్లను ఏర్పాటు చేసి ఆ డైరెక్టర్లలో ఐదుగురు ముదిరాజులకు, నలుగురు గంగపుత్రులకి ఇచ్చేందుకు నిర్ణయించుకొని ఈ ప్రతిపాదనలు వెళ్లిన తర్వాత మత్స్య

అభివృద్ధి సంస్థ పేరు మారి తెలంగాణ మత్స్య సహకార సంఘాల సమైక్య చైర్మన్ నియమించి నేడు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం దొంగే దొంగా దొంగా అన్నట్లు ఉందని గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. మత్స్య సహకార సంఘాలకు చట్టబద్ధత.జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలు సహకార చట్టానికి లోబడి, సహకార చట్టం నిర్దేశిక సూత్రాలకు అనుగుణంగా, ఏర్పాటు చేయడం జరగాలి. సహకార సంఘాల ఏర్పాటు సహకార చట్టం 1964, తెలంగాణ సవరణ చట్టము 2016 తో పాటు మత్స్యశాఖ నిబంధనలను పాటిస్తూ ఏర్పాటు చేయడం జరగాలి. ఆ సమావేశంలో ముందుగా ప్రమోటార్లను ఎన్నుకుని వారిలో నుంచి చీఫ్ ప్రమోటార్ ను ఎన్నుకుంటారు. చీఫ్ ప్రమోటార్ ను ప్రమోటార్లను ఎంపిక చేసి 90 రోజుల్లో జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ చేయాలి. ఒకవేళ 90 రోజులలోపు రిజిస్ట్రేషన్ చేయకుంటే చట్టం ప్రకారం చెల్లదు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసిన తర్వాత ఈ చట్టం 1964, 31 సెక్షన్ అండర్ సెక్షన్ 8 ప్రకారం సొసైటీ రిజిస్ట్రేషన్ తేది నుండి 180 రోజులలోపు సొసైటీకి ఎన్నికలు జరుపకుంటే రద్దు చేయబడినట్లుగా పరిగణించబడుతుంది.విలేకరుల సమావేశం లో తెలంగాణ ఫిషరీస్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, నారాయణపు మహేందర్ ముదిరాజ్, ఖమ్మం జిల్లా కన్వీనర్ బొమ్మకంటి సైదులు ముదిరాజ్, మొయినాబాద్ మండల అధ్యక్షులు తలారి బిక్షపతి ముదిరాజ్తదితరులు ఉన్నారు.3

వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె, వీర బ్రహ్మచారి.

– వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి అన్నారు.మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24 న అవలంలోకి వచ్చిందనిఅలాగేవినియోగుదారులప్రయోజనాలనుపరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణాల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్ లో అర్జీ దాకాలు చేసి న్యాయ పరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు, చట్టాలపై అన్ని వినియోగదారుల సంఘాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని అభినందించారు. అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని అన్నారు. ముఖ్యాంగా ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టలని అన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని నకిలీ వస్తువుల మోసాల నుండి బయటపాడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమని అన్నారు. వినియోగదారుల సంఘాల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ సంఘాల అధ్యక్షులు, సుధాకర్, జానీ, విజయ్ కుమార్, శ్రీనివాస్ ,

సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయండి

నిజం చెపుతా%శీ%. రామగుండం డిసెంబర్ 25.కే రాజన్న. జిల్లా కార్యదర్శి సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ.డిసెంబరు 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ..జరిగే రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ, తే ది : 2 5 – 1 2 – 2 024.రోజున గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కే రాజన్న. మాట్లాడుతూ... విప్లవకారుల ఐక్యత రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభ 2024.డిసెంబర్.28న జరుగుతుందని దీనికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధాన వక్తగా సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్ సింగ్ ఖట్కర్ హాజరైతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ఎస్ సీ సీ డబ్ల్యూ యు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ వెంకన్న, ఐ ఎఫ్ టీ యు నాయకులు ఈ నరేష్, బి అశోక్, చిలుక శంకర్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు మేరుగు చంద్రయ్య,పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి మల్లేష్, కాదాశి లింగమూర్తి,ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య, ఎడ్ల రవికుమార్,ఆర్ రాయమల్లు, కే మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు అటల్ బిహారీ వాజ్పేయి...

- బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 25(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా వాజ్పేయి గారి శత జయంతి ఉత్సవాల కో కన్వీనర్ తడుక వినయ్ అధ్వర్యంలో జరిగిన శత జయంతి ఉత్సవాల్లో భాగంగా భారతరత్న, మాజీ భారత ప్రధాని అటల్ బిహారి వాజపేయి గారి శతజయంతి సందర్భంగా అటల్ బిహారి వాజపేయి గారి చిత్రపటానికి పూలమాల వేసిన బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు.లి అనంతరం వారు స్థానిక ప్రభుత్వ జిల్లా హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేసి ఘననివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ హిందూ జాతీయవాదాన్ని తెర పైకి తెచ్చిన రాజనీతజ్ఞుడు, భారత రాజకీయాల్లో కాషాయ జెండా ఎగరేసిన దురంధరుడు, కార్గిల్ పోరుతో భారత సైనిక శక్తిని చాటిన ప్రజాసైనికుడు, నవభారత నిర్మాణానికి బాటలు వేసిన మహానాయకుడు దార్శనికతలో అపర చాణక్యుడు, రాజకీయాల్లో భీష్మ పితామహుడు భారతరత్న, మాజీ భారత ప్రధాని, అటల్ బిహారి వాజపేయి గారు అని తెలియచేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, రూరల్ మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి

రాజు మరియు గూడూరు సందీప్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శులు తాళ్లపెల్లి రాము మరియు గంధం రాజు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకటేశ్వర్ రావు, యువ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, ఉపాధ్యక్షులు మల్యాల సాంబమూర్తి, పోనుగొంటి రవీంద్ర చారి, వరంగల్ జిల్లా మహిళా మోర్చా నాయకురాలు సూత్రపు సరిత, నర్సంపేట పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్త సంధ్యారాణి, ఠాకూర్ ప్రత్యక్ష సింగ్, ఎస్టి మోర్చా

పట్టణ అధ్యక్షులు బానోతు రాజేందర్ సీనియర్ నాయకులు పొదిల్లా రామచందర్, వల్లే పర్వతాలు,గుగులోతు తిరుపతి, దికొండ సునీల్ పట్టణ యువ మోర్చ అధ్యక్షులు తప్పేట్ల సతీష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఢౌటం నిశాంత్, కందికొండ శ్రీనివాస్, వరంగంటి రాజ్ కుమార్, పురాని దేవేందర్, సంపత్, కనుక గణేష్, పార్టీ నాయకులు, యువ మోర్చ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

రాగూర్ తండాలో పాఠశాలను తెరిపించి ఉపాధ్యాయులను కేటాయించాలి...

- ఎం జె ఆర్ లంబాడి యువసేన నాయకుడు కరాటే కిరణ్ నాయక్.

ఉరుకొండ మండల్ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) రాగూర్ తండా. ఊరుకొండ మండలం , ఉరుకొండ పేట గ్రామపంచాయతీ పరిధిలోని విద్యా వ్యవస్థకు, రోడ్డు సౌకర్యాలకు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న తండా. ఉర్కొండ పేట గ్రామపంచాయతీకి ఎన్నికలు వస్తే నామినేషన్ అభ్యర్థులకు గెలుపును డిసైడ్ చేసే తండా, ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ స్కూలు తెచ్చినా, తండాలో ఉన్న స్కూల్ తెరువక చాలా మంది బడి పిల్లలు తండా నుండి ప్రైవేటు స్కూల్ కి వెళ్తున్నారు. చివరికి ప్రైవేట్ స్కూల్ లో స్కూల్ ఫీజులు కట్టలేక , పిల్లలు బడికి వెళ్ళలేక చిన్న వయస్సులోనే చదువుని అర్ధాంతరంగా మధ్యలో ఆపేసి ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయడం మగ పిల్లలు బాల కార్మికులుగా పనులు చేసుకోవడం జరుగుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వ పాలకులు, మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ) స్పందించి వెంటనే మారుమూల రాగూర్ తండాకు ఉపాధ్యాయులను కేటాయించి పిల్లల భవిష్యత్తుకు నాంది పలకాలని తెలియజేసుకుంటున్నాము

క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25(నిజం చెబుతాం)మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ క్రైస్ట్ గోస్పల్ మినిస్ట్రీస్ చర్చ్ లో క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంతవరకు మన జీవితాల్లో వెలుగులు నింపి, నిత్యం మనల్ని ముందుకు నడుపుతూ కృప చూపిన నా యేసయ్య ఇక ముందు కూడా మనందరిని కరుణించి ఎలాంటి ఆపద రాకుండా, అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరారు. పాస్టర్ బిషప్ దేవదానం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, నవీన్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి, శివాజీ తదితరులు పాల్గొన్నారు

ఉప్పల్ బెదిరి శిల్పారామం లో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25(నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో బుధవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా గురువు కుమారి సాత్విక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. మహాగణపతిమ్, లింగాష్టకం, బాలకనకయ్య, చిన్ని శిశివు , అన్నపూర్ణ, అల్లోనేరేల్లో, పేరిణి కౌత్వం, వారాహి, అష్టలక్ష్మి, గరుడ గమన మొదలైన అంశాలను స్ఫూర్తి, నిత్యశ్రీ, గగనశ్రీ, సాన్విక, యోషిక, జూషిత, సహస్ర, ప్రణవి, మనస్వి మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

క్రిస్టమస్ పండగ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ డిసెంబర్ 25 (నిజం చెబుతాం)రామంతాపూర్ చర్చి కాలనీ లోని లూర్డు మాత చర్చి లో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి లిమందముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్టమస్ పండగ అంటే ప్రేమను పంచే పండగ అని అన్నారు.మానవ సంబంధాలు కొరవడుతున్న ప్రేమను ,క్షమాపణ అనే గుణం తో తిరిగి భూమి పై పుననారుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫాదర్ దినేష్ శవ్రి ఫ్రాన్సిస్ సుధాకర్ పోలిశెట్టి ,బొక్క సురేష్ ,రత్న రెడ్డి ,మరి రెడ్డి ,ఏం భాస్కర్ ,డేవిడ్ సతీష్ ,రోజ్ మేరీ ,వినయ్ పాల్గొన్నారు

సేంద్రియ వ్యవసాయంతోనే.. ఆరోగ్య తెలంగాణ సాధ్యం

- ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (నిజం చెబుతాం)పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంను సందర్శించిన మేడ్చల్ జిల్లా రైతు బృందం రైతు పిట్టల శ్రీశైలంను అభినందించిన రైతులుసేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యం అవుతుందని ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. సేంద్రియ ఎరువులతో సాగు చేసిన ఆహార ఉత్పత్తులను మాత్రమే ప్రజలు ఆహారంగా తీసుకోవాలని ఆయన సూచించారు. నేడు అధిక ఉత్పత్తులు, ఆదాయం కోసం అత్యంత ప్రమాదకరమైన రసాయన ఎరువుల తో పంటలను సాగు చేస్తున్నారని, ధీంతో ప్రజలు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన రోగాల భారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు సంప్రదాయ వ్యవసాయ ఉత్పత్తులను అందించాలనే గొప్ప సంకల్పంతో పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి దంపతులు నాడు ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడినట్లుగానే, నేడు ఆరోగ్య తెలంగాణ కోసం నిర్విరామంగా కృషి చేయాలన్నారన్నారు. తెలంగాణ లోని ప్రతి పౌరుడు, ముఖ్యంగా ప్రతి రైతు పిట్టల ఆర్గానిక్ ఫామ్ ను సందర్శించాలని ఆయన సూచించారు. పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంలో స్ఫూర్తిదాయకమైన వ్యవసాయం జరుగుతుందని, ఈ వ్యవసాయ పద్ధతులను రాష్ట్రంలో ని ప్రతి రైతు పాటించాలని ఆయన సూచించారు. మేడ్చల్ జిల్లా రైతు సమన్వయ సహకార సంఘం అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ పిట్టల ఆర్గానిక్ ఫామ్ లో ఆరోగ్యవంతమైన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. పాత పద్ధతులను అవలంభిస్తూ అధునాతన విధానాలతో ఆరోగ్యంతో పాటు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పంటలను , ఎక్కువ ఉత్పత్తి ని సాధిస్తుండటం అభినందనీయం అన్నారు. సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమకారుడు, అభ్యుదయవాది పిట్టలశ్రీశైలం, కృష్ణవేణి దంపతులు అనేక కష్ట నష్టాలకు ఓర్చి భవిష్యత్తు తరాలకు ఆర్గానిక్ పద్ధతులలో చేసే వ్యవసాయంను పరిచయం చేయాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రంలో అవలంభిస్తున్న వ్యవసాయ పద్ధతులు ఆదర్శంగా, ఆచరణీయంగా ఉన్నాయని, ప్రతి రైతు పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించాలని ఆయన సూచించారు. ఈ సందర్శనలో మేడ్చల్ జిల్లా పరిధిలోని అన్ని మండలాల రైతులు పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని రైతులు పిట్టల ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రం నిర్వాహకులు పిట్టల శ్రీశైలంను అభినందించారు.

భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పాయ్ శతజయంతి నివాళులు, ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (నిజంచెబుతాం) భారతదేశ గర్వించదగ్గ ముద్దుబిడ్డ అటల్ జి అని స్వచ్ఛమైన పాలన అందించిన ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన జన్మదినాన్ని సుపరిపాలన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, దేశ ప్రగతికి మూలమైన గ్రామ సడక్ యోజన మొదలుకొని స్వర్ణ చతుర్భుజి రోడ్ల వరకు టెలికాం విద్యా ప్రైవేటికరణ వంటి అనేక రంగాల్లో విప్లాత్మక మార్పులకు నాంది పలికిన యోధుడు ఆయన అని ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలు కొనసాగించి దేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగాన నిలపాలని కోరారు.

బిజెపి పార్టీ అంటేనే పేదలకు అండ దండ

- ఏ కులాలకు వర్గాలకు బిజెపి వ్యతిరేకం కాదు

- బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఒర్సు ఆంజనేయులు

ఊర్కొండ మండల (నిజం చెపుతాం)మండలంలోని ఉరుకొండ పేట శివారులోని రెడ్యా తండా ప్రభుత్వ భూముల విషయంలో రైతులు గత కొన్ని రోజులుగా చేస్తున్న నిరసన విషయంలో బిజెపి పార్టి నాయకుల ప్రమేయం లేదని, హరిజన ,గిరిజన వర్గాలే కాకుండా బడుగు, బలహీన వర్గాల సమస్యల కొరకు నిరంతరం పోరాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో బిజెపి మండల అధ్యక్షుడు ఓర్సు ఆంజనేయులు తెలియజేశారు. వాస్తవంగా భూములు 100 సంవత్సరాల నుంచి గిరిజనులు సాగు చేస్తున్నారని, ఒకవేళ గత ప్రభుత్వాలు కొంతమందికి పట్టాలు, ప్రోసిడింగులు ఇస్తే భూమి లేనిది పట్టాలు ఎందుకిచ్చారని దానిని నిగ్గు తేల్చి వారికి న్యాయం చేయాల్సింది రెవెన్యూ అధికారులేనని సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వ భూమి విషయంలో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకూ బిజెపి పార్టీ తరపున త్వరలో జిల్లా కలెక్టర్ కి, రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, రేపని శ్రీనివాస్, బ్రహ్మచారి ,పూర్ణచంద్ రెడ్డి ,ఆంజనేయులు, వేణు ,సురేష్, కిరణ్ ,సందీప్ కుమార్,లక్ష్మణ్ గౌడ్, ఆంజనేయులు, కొమ్ము శీను ,బాలకృష్ణ , సురేష్ ,శివ ,మల్లేష్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కు అరుదైన అవార్డ్,..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 25 (నిజం చెబుతాంమేయర్ డా. అమర్ సింగ్ నేతృత్వంలోని పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్‌కు స్వచ్ఛ్ భారత్ మిషన్ 2.0 లో మరో అవార్డ్ సుస్థిర సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతులను ప్రోత్సహించి,సుస్థిర వాతావరణాన్ని నిర్మించడంలో గేమ్ ఛేంజర్ గా నిలిచిన పీర్జాదిగూడ మున్సిపాలిటీ స్థిరమైన ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను ప్రోత్సహించడంలో పీఎంసీ గొప్ప పనితీరుని కనబరిచింది పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చెయ్యడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలకమైనవి స్వచ్ఛమైన ప్రకృతి నిర్మాణాన్ని ఏర్పాటు చెయ్యడానికి ఇతర మునిసిపాలిటీలు కూడా అనుసరించడానికి ఒక నమూనాగా పీర్జాదిగూడ మున్సిపాల్ కార్పొరేషన్ నిలిచింది ఈ క్లీన్ ఇండియా మిషన్ అనేది దేశవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమం. స్థిరమైన ఘన వ్యర్థాల నిర్వహణపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది వ్యర్థాలను పారవేసే సమస్యలను పరిష్కరించడమే కాకుండా పర్యావరణ స్థిరత్వంతో పాటు ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.ఇలాంటి ప్రయత్నాలు మెరుగైన వ్యర్థాల విభజన, కంపోస్టింగ్, రీసైక్లింగ్, పల్లపు వ్యర్థాల తగ్గింపుకు దారితీస్తాయి, ఇలాంటి కార్యక్రమాలు వల్ల స్థిరమైన పట్టణ వాతావరణానికి ఏర్పాటుకు దోహదం చేస్తుంది. ఇలాటి గుర్తింపు పొందిన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌కు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు ప్రజా ఆరోగ్యం మరియు ప్రకృతి పరిరక్షణ విషయంలో మేయర్ అమర్ సింగ్ కృషి అభినందనీయం మేయర్ అమర్ సింగ్:- ఈ అవార్డు సాధించడంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పనితీరుని ప్రశంసించిన మేయర్ అమర్ సింగ్ ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ%ా% ఇది కేవలం నా ఒక్కరి కృషి వల్ల మాత్రమే వచ్చిన గుర్తింపు కాదని%ా% ఇందులో మా మున్సిపాలిటీ సిబ్బంది, అధికారుల పనితీరు ఉందన్నారు%ా% ముఖ్యంగా మా పీర్జాదిగూడ ప్రజల సహకారం మరువలేనిదన్నారు

అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్సింబల్ 25(నిజం చెబుతాం)మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల కైలాసగిరి అయ్యప్ప సేవాసమితి అద్వర్యం లో మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు పోలపాక అంజయ్య ,ఉదయ్ కిరణ్ స్వామి ,అనిల్ గుప్తా , సమ్మయ్య , యాకయ్య,వెంకట్ హర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

సమస్త మానవాళి రక్షణ కొరకే క్రీస్తు జననం

హుజూర్ నగర్ డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్విచారణ గురువు ఫాదర్ మరయ్యప్రపంచ వ్యాప్తంగా ఉన్న సర్వ మానవాళి రక్షణ కొరకు క్రీస్తు జన్మించాడని,ఆయన చూపిన సన్మార్గంలో నడుస్తూ క్యాథలిక్ విశ్వాసులు సోదర భావంతో జీవించాలనిసెయింట్ జోసెఫ్ చర్చ్ విచారణ గురువు ఫాదర్ మరయ్య తెలిపారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారంహుజూర్ నగర్ లోని సెయింట్ జోసెఫ్చర్చిలో దివ్య పూజ బలి సమర్పణ గావించారు.ఈ సందర్భంగా విచారణ గురువు ఫాదర్ మరయ్య క్రిస్మస్ సందేశాన్ని వినిపిస్తూ,క్రీస్తు బోధనలను పాటిస్తూక్యాథలిక్ విశ్వాసులు సంపూర్ణ హృదయంతో ఆయనను ఆరాధించాలని,తోటి వారి పట్ల,ప్రేమ, దయ,కరుణ, స్నేహభావాన్ని కలిగి ఉండాలని అన్నారు.స్వార్థం,అహం,క్రోధం విడిచి పెట్టాలని, తమకున్న దానిలో లేని వారికి దానం చేయాలని తెలిపారు.తదనంతరం బాల యేసుని దర్శించుకుని భక్తులు పులకించారు.భక్తులందరూ దివ్య సప్రసాదాన్ని స్వీకరించారు.ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ ఆరాధనలో సిస్టర్స్ గాలి సుందరి సుపీరియర్,బెల్లంకొండ పుష్ప,పెంటారెడ్డి పుష్ప,కుసుమ,గొలమారి బాలసుందరి, క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

ఘనంగామాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి వేడుకలు..

- విలువలతో కూడిన రాజకీయ వెత్త మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి.

- పట్టణ బిజెపి అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి కొనియాడారు. భారత మాజీ ప్రధానిఅటల్ బిహారీ వాజ్ పాయ్ శత జయంతి వేడుకలను నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ 1984 లో భారతీయ జనతా పార్టీ కేవలం రెండు పార్లమెంట్ సీట్లు తో ప్రస్థానం మొదలుపెట్టి నేడు దిగ్విజయంగా భారతదేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని కొనియాడారు.అవిశ్వాస తీర్మానంలో ఒక్క ఓటు తేడాతో తృణప్రాయంగా ప్రధాని పదవిని సైతం వదులుకున్న గొప్ప రాజనీతిజ్ఞుడు అని కొనియాడారు. భారతదేశ అభివృద్ధి కోసం అనునిత్యం తపన పడిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్ పాయ్ అని అన్నారు. నేటి తరం రాజకీయ నాయకులు ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని యువతకు సూచించారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం తుది వరకు కట్టుబడిన గొప్ప రాజకీయ నాయకులు అన్నారు .ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల టౌన్ ప్రధాన కార్యదర్శి కొనతం నాగిరెడ్డి కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి , బూత్ అధ్యక్షులు కాలం నాగయ్య ,ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాల్వ సైదులు, పూర్ణచంద్రరావు, దేవి రెడ్డి నాగిరెడ్డి, కొనతం కిరణ్ రెడ్డి, గొట్టేటి పవన్, పుల్లెంల సతీష్ ,పెండెం నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సి ఎస్ ఐ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

హుజూర్ నగర్ డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ క్రిస్మస్ .శుభ సందర్భంగా హుజూర్నగర్ పట్టణంలోని తిలక్నగర్ సిఎస్ఐపెద్ద చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు భారీ కేకును కట్ చేసి ఏసుక్రీస్తు జన్మించిన వాక్యమును పాస్టర్ ఫ్రాంక్లిన్ బోధించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దలు. కోల్లపూడి యోహాన్. కుడుముల ఏలియా. మామిడి జాన్ రత్నం. సెక్రటరీ కోల్లపూడి పద్మ. ట్రెజరర్ కోల్లపూడి జ్యోతి. రాగి విజయ రాణి. దగ్గుపాటి జ్యోతి. కోల్లపూడి జాన్ వెస్లీ. కోల్లపూడి రమేష్. మామిడి ఇమ్మానుయేలు. మామిడి బెంజి. కోల్లపూడి ఏసురత్నం. ఇంకా చాలామంది పెద్దలు యువకులు మహిళలు క్రిస్మస్ వేడుకల్లో తదితరులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

- విద్యార్థి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్షం నాయక్

హుజూర్ నగర్ డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్హుజూర్ నగర్ పట్టణములో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం కొత్త అడ్మిషన్ లకై పాఠశాలలో చదువుతున్న విద్యార్థులచే వేరే పాఠశాలల్లో చదివే విద్యార్థుల వారి తల్లిదండ్రుల అడ్రెస్స్ ఫోన్ నెంబర్లు తేవాలని ఒత్తిడి చేస్తున్నారు. తక్షణమే శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సౌదాసోతు బిక్షం నాయక్ అన్నారు. సెలవు దినాలలో విద్యార్థులకు అడ్రెస్స్ నింపే ఫామ్స్ ఇచ్చి ఒక్కొక విద్యార్థి ఇతర పాఠశాల లో చదువుతున్న విద్యార్థుల 10 మంది విద్యార్థుల వివరాలు సేకరించాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇదే విషయంపై తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు పాటించని శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని, యాజమాన్యం పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కోదాడ, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధన పాటించాలని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలు 35, ఆటోలు 33 పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలతో పాటు సంబంధిత పత్రాలు నెంబర్ ప్లేట్లు కచ్చితంగా ఉండాలని లేని పక్షంలో వాహనాలు సీజ్ చేయటం జరుగుతుందన్నారు. ఆటోలలో పరిమితి మించి వాహనాలు నడపొద్దని సౌండ్ సిస్టం ఉండొద్దని అన్నారు. ఆయన వెంట పట్టణ ఎస్సై సైదులు, ఏఎస్ఐలు రమేష్, కేపీ చారి, హెడ్ కానిస్టేబుల్ మండవ హుస్సేన్ గౌడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి డిసెంబర్ 25 నిజం చెపుతాం తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు బుధవారం రోజున కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు జయపాల్ నాయక్,ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల అధ్యక్షులు అంబటి రాములు,సూర్యాపేట జిల్లా నాయకులు అభిలాష్,ఆరాధ్య ఫౌండేషన్ సూర్యాపేట జిల్లా ఎస్టీ సెల్అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్,ఆరాధ్య ఫౌండేషన్ తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు వీరా నాయక్,ధారాసింగ్,సూర్యాపేట జిల్లా నాయకులు బద్రి,మధు,ఆరాధ్య ఫౌండేషన్ మద్దిరాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు సుమన్ నాయక్,ఉల్లెందుల వెంకన్న,జయరాం నాయక్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సెంటినరి బాపిస్ట్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- క్రిస్టియన్ నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎస్సై రవీందర్ నాయక్.

నేరేడుచర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఉప్పుల లేవి సెంటినరి బాప్టిస్ట్ చర్చి లో క్రిస్మస్ సందేశం ఇస్తున్న పాస్టర్ పి.శ్యామ్ డేవిడ్ క్రిస్టియన్ పేద మహిళలకు చీరలు పంపిణి చేస్తున్న నేరేడుచర్ల ఎస్సై. రవీందర్ నాయక్ మాజీ జడ్పీటీసీ రాపోలు నర్సయ్య ఈ కార్యక్రమంలో డాక్టర్ రాపోలు కరుణాకర్ ఎన్, పి. పెద్దలాజర్, డాక్టర్ బాబు రవి, సైదులు, ఆర్ . సురేష్, ఎన్ నాగయ్య, పి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు

కొణతం సత్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి

నేరేడుచర్ల డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణం బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొణతం సత్యనారాయణ రెడ్డి మనవరాలు దుర్గశ్రేవాసిని 13సం.రాలు అమెరికాలో అనారోగ్యంతో మృతి చెందిన వార్త తెలుసుకొని వారి నివాసం నేరేడుచర్ల చేరుకొని వారి కుటుంబసభ్యులను బుధవారం రోజున పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి .,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ ఉన్నారు

అర్వపల్లి లో ఘనంగా శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు

తుంగతుర్తి డిసెంబర్ 25 నిజం చెపుతాం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలు బుధవారం అర్వపల్లిలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శ్రీకాంత్ రాజు సమాజ సేవలో రాణిస్తూ ఉండాలని కొనియాడారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నాయకులు నర్సింగ వెంకటేశ్వర్లు జయపాల్ నాయక్, తాడోజు ఆచారి, కొమ్ము విజయ్, రవి, రెంటాల కర్ణ కుమార్ పాల్గొన్నారు

ఘనంగా రాయపూడి యశ్వన్ జన్మదిన వేడుక

కోదాడ, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు రాయపూడి వెంకట్ నారాయణ మనవడు రాయపూడి యశ్వన్ జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలు బంధువులు నాయకులు పాల్గొని యశ్వన్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి దీవించారు.ఈ కార్యక్రమంలో రాయపూడి సాత్విక్, సింధు, స్వరాజ్యలక్ష్మి, బంధువులు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

చర్ల డిసెంబర్ 25 (నిజం న్యూస్) మండలంలోని పలు చోట్ల ఘనంగా క్రిస్మస్ వేడుకలనుజరుపుకున్నారు. మండల కేంద్రంలో గల సీఎస్ఐ చర్చి లో ఫాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రెవ రెండ్ ఐ జెర్మియా కేకు కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ ఏసు క్రీస్తు జననం గురించి వివరించారు. లోక రక్షణ కోసం జన్మించిన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర గురించి వివరించారు. నేడు రక్షకుడు మన కొరకు పుట్టియున్నాడు. ఆయనే ఏసుప్రభువు.

వైరా లో ఎయిర్టెల్ ఫైబర్ సేవలను ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్

డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ వైరా నియోజకవర్గం వైరా మున్సిపాలిటీ పరిధిలోని నూతన వ్యాపార సముదాయాన్ని ప్రారంభించిన ఎయిర్టెల్ ఫైబర్ నెట్వర్క్ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన వెలిగించి కేక్ కట్ చేసి ప్రారంభించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపాలిటీ చైర్మన్ సూతకని జైపాల్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి నీ తారాములు, కట్ల రంగారావు,టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతి,సురంపల్లి రామరావు,రంపూడి రోశయ్య, బోళ్ళ గంగారావు,వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పాలేటీ నరసింహారావు,పోదిల హరినాథ్,చెరుకూరి కిరణ్, టీడీపీ మండల అధ్యక్షులు కిలారి సురేందర్,పణితి శ్రీను, పల్లపు కొండలు,దర్నా రాజశేఖర్,కర్నాటి హనుమంతరావు,వీరంశెట్టి సీతారాములు,కొల్లి రమేష్, ఏదునూరి

ఆశ్రమ పాఠశాల సి.ఆర్.టి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: ఎస్.ఎఫ్.ఐ

- ఆరు నెలల పెండింగ్ జీతాలను తక్షణమే విడుదల చేయాలి.

- యస్.భూపేందర్ జిల్లా ఉపాధ్యక్షులు

భద్రాచలం డిసెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ఐటిడిఏ ఆఫీస్ ముందు ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ టీచర్లు(సి.ఆర్. టి) చేస్తున్న నిరవధిక సమ్మెకు ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని,ఈ నిరవధిక సమ్మెకు మద్దతు తెలియజేస్తూ జిల్లాఉపాధ్యక్షులుయస్,భూపేందర్ మాట్లాడుతూగత ఆరు రోజులుగా ఆశ్రమ పాఠశాలల సి.ఆర్.టిఉద్యోగులు నిర్వర్తిక సమ్మె ఎస్.ఎఫ్.ఐ.సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో ముందుండే కాంట్రాక్ట్ టీచర్లకు గత ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో రాకముందు హామీలు ఇచ్చి అధికారం వచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను నెరవేర్చే దాంట్లో ముందు ఉండకుండా టీచర్లను ఇబ్బందులు పెడుతున్నారని, ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్న చట్టాన్ని కూడా తుంగలో తొక్కుతూ,రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయకుండా ఉద్యోగులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా 2,100 మంది కాంట్రాక్ట్ టీచర్స్ పనిచేస్తున్న వారి ఉద్యోగ భద్రత లేదని, జీతభత్యాలు ఏమాత్రం పట్టించుకోకుండా అరకురా జీతాలను కూడా నెలనెలా ఇవ్వకుండా నిర్లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాల సి.ఆర్.టి.ఉద్యోగులు సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని, పాఠశాలలో చదువులు లేక ఉపాధ్యాయులు బోధన సిబ్బంది సమ్మెలో ఉంటే ఎలా చదువుకుంటారని విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని కొంతమంది ఉపాధ్యాయులను సర్దుబాటు చేసిన ఆశించిన మేరకు సిలబస్ పూర్తికావడం లేదని పరీక్షల సమయం దగ్గర పడుతుండటంతో పరీక్షలు ఎలా రాయాలని ఆందోళనలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ్రమ పాఠశాల కాంట్రాక్ట్ ఉద్యోగులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కారం చేయకపోతే ఎస్.ఎఫ్.ఐ.ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాలోని విద్యార్థులందరినీ సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆదివాసి సంక్షేమ పరిషత్ మణుగూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మణుగూరు డివిజన్ పరిధిలో గల ఐదు మండలాల స్థాయి (పినపాక,కరకగూడెం,మణుగూరు,అశ్వాపురం, బూర్గంపాడు) అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది జీవో నెంబర్ 3 తో అనుబంధంగా ఉన్న 29 జీవో లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేసే విధంగా మన ఎమ్మెల్యే లు అసెంబ్లీలో మాట్లాడాలి, తీర్మానం చేయించాలి.లి మన ఎస్టీ రిజర్వేషన్ ను లంబాడీలు అమలు పరచకూడదు. లి 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలుచేసి, మన ఆదివాసి ప్రాంతాలకు అక్రమంగా వలసలు వచ్చిన గిరిజనేతలను తక్షణమే మైదాన ప్రాంతాలకు తరలించాలి. మొదలగు డిమాండ్స్ పై చర్చించి దశల వారి ఉద్యమానికి తీర్మానం చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..... జీవో నెంబర్ 3 అనేది ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగస్తులకు గుండెకాయ లాంటిదని అటువంటి జీవో నెంబర్ 3, ఆదివాసి సంక్షేమ పరిషత్ అనుబంధ సంఘాల పోరాట ఫలితంగానే 2000 సంవత్సరంలో అమల్లోకి వచ్చి, అనేక వేల కుటుంబాలలో వెలుగులు నింపింది. అటువంటి జీవో నెంబర్ 3 భారత సుప్రీంకోర్టు ద్వారా కుదించబడి అమలుకు నోచుకోవడం లేదు,దానివల్ల వేలమంది నిరుద్యోగ యువత ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు ఉద్యోగాల పేరుతో ఏజెన్సీ లోకి వలసలు వచ్చే గిరిజన ఇతరుల వలన 1/70 చట్టం ఉల్లంగించబడుతుంది.అందువలన మన ఒక్కొక్క చట్టం సవరణలకు గురవుతూ, ఉల్లంఘించబడుతూ, మనకు ఆయువుగా ఉన్నటువంటి, గిరిజనేతరుల మన ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకోకుండా, భూములు కొనకుండా ఉన్న చట్టాలు మన ప్రజాప్రతినిధుల అసమర్థత వల్ల,మన ప్రజల అనైక్యత వల్ల మన చట్టాలకు తూట్లు పడుతున్నాయి. భూగోళాన్ని కొన్ని విషపూరిత సూర్యకిరణాల నుంచి కాపాడుతూ ఉన్నది ఓజోన్ పొర, అలాగే మన ఏజెన్సీ భూభాగాలను గిరిజనేతరులు ప్రభుత్వ పాలకుల నుంచి మనకు రక్షణ కల్పించేవి 1/70 చట్టం,పేసా చట్టం లు ఓజోన్ పొర లాంటివి.మనం నిర్లక్ష్యంగా ఉంటే భవిష్యత్తులో ఈ ఓజోన్ పొర లాంటి మన చట్టాలన్నీ కూడా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉన్నది. కనుక ఆదివాసి యువత,మేధావులు,మహిళలు విద్యార్థిని విద్యార్థులు మేల్కొని ఆదివాసి ప్రజా ఉద్యమంలో పాల్గొని మన హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.తరువాత రాష్ట్ర సెక్రటరీ తాటి వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఈ క్రింది విధంగా మణుగూరు డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. 1)అధ్యక్షులుగా ఈసం సూర్య బాబు. 2)ప్రధాన కార్యదర్శిగా తుర్రం రవి కుమార్ 3) ఉపాధ్యక్షులు ఇర్పా నాగరాజు4) ఉపాధ్యక్షులు సోలం వెంకటరమణ5.పడిగ అశోక్(కోశాధికారి) 6.సోలం రమేష్(కార్యదర్శి)7.పోలేబోయిన రాజు(కార్యదర్శి) 8.కొమరం శ్రీను(కార్యదర్శి) 9.ఇర్ప రామకృష్ణ(కార్యదర్శి) 10.గొగ్గల బాలు(కార్యదర్శి) 11.బోడిక నరేష్(కార్యదర్శి)12.వాగబోయిన శివ (కార్యదర్శి) 13.తాటి సూర్య తేజ మొదలగు వారిని మణుగూరు నూతన డివిజన్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా నాయకులు వాగబోయిన చంద్రయ్య దొర, జిల్లా కోశాధికారి సోలం రామారావు జిల్లా కార్యదర్శి వాగుబోయిన శ్రీను, మణుగూరు మండల అధ్యక్షులు సోలం హరిశంకర్, కరకగూడెం మండల అధ్యక్షులు చందా రామకృష్ణ,ఉపాధ్యక్షులు గొగ్గల నారాయణ మరియు జేఏసీ కరకగూడెం మండల అధ్యక్షుడు పోలేబోయిన వెంకటనారాయణ , మణుగూరు మండల కమిటీ కార్యదర్శులు వాడ రాంబాబు, కొమరం కోటి, కొంద్రు నాగేందర్,ఈసం రవికుమార్ గొగ్గలి రామారావు ఈసం వినోద్ ఈసం ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం... అపార నష్టం

- వర్షంతో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు

చర్ల డిసెంబర్ 25(నిజం న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ ద్రోణి కారణంగా మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుండి చిరుజల్లులు కురుస్తున్నాయి.దీంతో అన్నదాతలు చేతికి వచ్చిన పంటను కాపాడుకోవడానికి అన్నదాతలు ఉరుకులు పరుగులు తీశారు.కల్లాలు, కొనుగోలు కేంద్రాలపై ఉన్న ధాన్యం తడసి ముద్దైందని అన్నదాతలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందివచ్చిన తరుణంలో వర్షం కురవడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.మండలంలో ఎక్కడ చూసినా తడిసిన ధాన్యమే కనిపించింది.పంటను రక్షించుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. పొలాల్లో ఆరబోసిన పంట తడిసిపోవడంతో వాటిని రాశులు కోసేందుకు వారు పడుతున్న కష్టాలు అంతింతకాదు. ఎక్కడ చూసినాపొలాల్లోనూ రోడ్లపై దాన్యపురాశులు కనబడుతున్నాయి. లక్షలాది రూపాయల ధాన్యం అకాల వర్షానికి నడవకుండా రక్షించుకునేందుకు పరుగులు పెడుతున్నారు. మిర్చి పంటకు ఇప్పటికే ఎకరానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెట్టుబడులు పెట్టామని వర్షానికి పూత రాలిపోయి కొన్నిచోట్ల మిర్చి పంట నేలకొరిగింది. దీంతో రైతులు భారీ గా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సులువుగా కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు

పరి.పాలు ట్రినీటి దేవాలయం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పివి కాలనీ పరి.పాలు ట్రినీటి దేవాలయం చర్చి లో క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అనంతరం చర్చి పోస్టర్స్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యే పాయంని ఆశీర్వదించారు అనంతరం పాయం వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు సోదరీ మణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రైస్తవ సోదరీ సోదరీమణులతో క్రిస్మస్ పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రభువు ఆశీస్సులతో దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రపంచం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకునే గొప్ప పండుగ క్రిస్మస్ అని కొనియాడారు. సమాజంలో శాంతి సహనాలతో ప్రజలంతా జీవించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు అన్ని మతాల పట్ల ఆదరణ సర్వ మతాలను సమానంగా చూసే గుణం మన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంతమని వెల్లడించారు క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు క్రిస్మస్ వేడుకలు జరుపుటకు నిధులు మంజూరు చేసిన గొప్ప మనసున్న నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు పినపాక నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలు కలిగి ఉండాలని ఏసుప్రభు ని వేడుకున్నాను అని తెలియజేస్తూ క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ టౌన్ ప్రెసిడెంట్ శివ సైదులు, సింగరేణి ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు కృష్ణంరాజు, సుబ్బారెడ్డి పాతూరి వెంకన్న జీవరత్నం గుడిపూడి కోటేశ్వరరావు , గాండ్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన: డీఎంహెచ్వో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా అన్ని రకాల ఆసుపత్రి రికార్డులను పరిశీలించారు. నేషనల్ హెల్త్ ప్రోగ్రాం ఇండికేటర్లలో 100% అచీవ్‌మెంట్ సాధించాలని ఆదేశించారు. సికెల్ సెల్ స్క్రీనింగ్, కార్డ్స్ త్వరగా డిస్ట్రిబ్యూషన్ పూర్తి చేయాలని చెప్పారు.

క్రైస్తవ బంధువులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి

డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధిక్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు ఈ పండుగ పర్వదినాలలో క్రిస్టియన్ సోదరులందరూ ఆనందోత్సాహాల నడుమ నూతన ఉత్తేజంతో ఈ పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నాను పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మరొక్కసారి కోరుకుంటూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నిండాలని వారి జీవితాలు బంగారుమయం కావాలని కోరుకునే లేళ్ళ వెంకటరెడ్డి జూలూరుపాడు మండలం

జూలూరుపాడు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బాధావత్ రవిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు

డిసెంబర్ 25 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధి వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బాదావత్ రవిని మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు కంచర్ల హరీష్ మరియు కాంగ్రెస్ పార్టీ సేవదళ్ మండల ప్రధాన కార్యదర్శి మరియు సోషల్ మీడియా మాడుగుల నాగరాజు.

మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : – శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కల్వరి టెంపుల్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.నగరంలో ప్రఖ్యాతిగాంచిన మియాపూర్ కల్వరి టెంపుల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా కన్నుల పండుగగా జరిపారు .ఈ ప్రసిద్ధ టెంపుల్ కు నగరం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తండోప తండాలుగా తరలి కల్వరి టెంపుల్ దారి పట్టారు. సుశిక్షితులైన వాలంటీర్ వ్యవస్థ ను కల్వరి టెంపుల్ నిర్వహకులు ఏర్పాటు చేసి విశ్వాసుల కీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. యేసు దాసులు ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బ్రదర్ అనిల్ కుమార్ క్రీస్తు సందేశాన్ని సంఘ సభ్యులకు వినిపించారు.క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే లఘు నాటికలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేలాది మంది విశ్వాసులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బచ్చోడు నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన అఖిలపక్ష నాయకులు.

- తిమ్మిడి హనుమంతరావు, బింగి రమేష్, జక్కుల యాదగిరి,

తిరుమలాయపాలెం డిసెంబర్ 25 నిజం చెప్పుతాం న్యూస్,,తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో చిన్న జిల్లాలు, చిన్న మండలాలు, చిన్న గ్రామపంచాయతీలు ఉండాలని సంకల్పంతో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తక్కువగా ఉన్న జిల్లాలను మండలాలను ప్రజలకు సౌకర్యంగా ఉండాలని ఉద్దేశంతో చిన్నచిన్న జిల్లాలు మండలాలు చేశారని అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో కొత్త మండలాలు జిల్లాలు ఏర్పడ్డాయని అదే క్రమంలో తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామాన్ని కూడా నూతన మండలం చేయాలని గత పది సంవత్సరాలుగా ప్రజా పోరాటాలు చేస్తున్న ఇంతవరకు మండలం చేయకపోవడం ప్రజలకు ఇబ్బంది కలిగించటమేనని అఖిలపక్ష నాయకులు జక్కుల యాదగిరి, బింగి రమేష్, తిమ్మిడి హనుమంతరావు అన్నారు, ఈరోజు ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస రెడ్డి గకి బచ్చోడు గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని 18 గ్రామపంచాయతీ తీర్మానాలు, 8 ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగినది. బచ్చోడు గ్రామం నాకు తిరుమలాయపాలెం మండల కేంద్రం 20 కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది హార్దిక భారం రవాణా సౌకర్యం లేక ప్రజలు ఎంత ఇబ్బందులు గురవుతున్నారని అలాంటి తిరుమలాయపాలెం నుండి వేరు చేసి నూతనంగా బచ్చోడు గ్రామాన్ని ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండాలని విధంగా బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని పాలేరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఎన్నోసార్లు విన్నవించిన వారు బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు . అలాగే ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు కూడా హామీ ఇచ్చారు వారిచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు వారిని కోరడమైనది.కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా తండాలు, చిన్న గ్రామ పంచాయతీలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిన్న గ్రామాలను అందుబాటులో ఉండటం కోసం కొత్త మండలాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంద) ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, సిపిఎం రైతు సంఘం జిల్లా నాయకులు బింగి రమేష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు జక్కుల యాదగిరి అడిషనల్ కలెక్టర్ కి వివరించారు. బచ్చోడు గ్రామాన్ని మండల కేంద్రం ఏర్పాటు చేయకపోతే రాబోవు రోజుల్లో ప్రజా పోరాటాలు చేసి సాధించుకుంటామని వారు అన్నారు.

బచ్చోడు లో న్యూడెమోక్రసీ ఐక్యత పోస్టర్లు ఆవిష్కరణ

- సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

- మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్

తిరుమలాయపాలెం డిసెంబర్ 25 నిజం చెప్పుతాం న్యూస్,,సుదీర్ఘకాలం చర్చల అనంతరం 2013 చీలిక తర్వాత అనేక విధాలుగా విడిపోయిన న్యూడెమోక్రసీ ఇప్పుడు ఒకటవబోతోందనీ ఈ విలీన సభకు ముందస్తుగా ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సును ఏర్పాటు చేస్తున్నాం ఈ సదస్సును జయప్రదం కోరుతూ తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో న్యూడెమోక్రసీ విప్లవ ల ఐక్యత వాల్పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ దేశంలో అర్థవలస అర్థ భూస్వామ్య విధానం కొనసాగుతుందని దాన్ని అంతం చేయటం కొరకు ఫ్యూడల్ వ్యవస్థను రద్దు చేయాలని మహత్తర పోరాటంలో ముందుకు సాగుతూ రెండు న్యూ డెమోక్రసీ ల కలయిక జరగబోతుందని దున్నేవాడికే భూమి నినాదంతో వ్యవసాయక విప్లవాన్ని విజయవంతం చేయాలని ఏకైక లక్ష్యంతో ప్రతిఘటన పోరాట లైన్ ఏకైక మార్గమని రేపు రెండు న్యూడెమోక్రసీ లు కలయిక భారతదేశానికి వన్నె తెచ్చే విధంగా జరగబోతుందని వారు అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకం భారతదేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు ఈ కలయిక భారతదేశవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి మేలు జరుగుతుందని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శ్రేణులు ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాలేరు డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి గ్రామ సీనియర్ నాయకులు సకినాల వెంకన్న,ధారమళ్ళ శంకర్, వంగూరి రవి,తురక కోటయ్య,గొర్రెపాటి వెంకన్న, మహేష్,భగత్ సింగ్,జానీ తదితరులు పాల్గొన్నార

క్రిస్టమస్ సెలబ్రేషన్ లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుమంగీలాల్ నాయక్

డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలం బేతాళపాడు గ్రామం లోనిక్రిస్టమస్ పర్వదినాన ప్రార్థనా మందిరంలో క్రిస్టమస్ సెలబ్రేషన్ పాల్గొని శుభాకాంక్షలు మండల అధ్యక్షులు మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనిమానవత్వాన్ని చాటే ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచాన్ని ఎంతగానో ప్రభావితం చేసినవి క్షమాగుణం,శాంతి,కరుణ, సహనం,ప్రేమతో జీవించిన క్రీస్తు జీవన గమనం,నేటికీ అందరికీ ఆచరణీయము ఈ క్రిస్మస్ పండుగతో ప్రజలందరి జీవితాల్లో శాంతి,సంతోషం, ఐశ్వర్యం సిద్ధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మిత్రులకు శ్రేయోభిలాషులకు క్రిస్మస్ శుభకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు సేవాదళ్ అధ్యక్షుడు కిషన్ నాయక్ మండల యువజన నాయకులు శ్రీనునాయక్ భాస్కర్ నాయక్ చర్చి పాస్టర్ రాందాస్ అనీల్ నాయక్ మరియు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణా రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియచేసిన -పాదెం

భద్రాచలం డిసెంబర్ 25 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి, సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:క్రిస్మస్ పర్వదిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం నియోజకవర్గం లోని వారి క్యాంపు కార్యాలయం జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్,మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు,ఆధ్వర్యంలో, నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థన లో పాల్గొని కేక్ కట్ చేసిన తెలంగాణా రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, అనంతరం క్రైస్తవ సొదరి సోదరు లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

నూతన వావ్ ఎకో మోటార్స్ ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను ప్రారంభోత్సవం

- మంత్రివర్యులు క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి

- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివ రామకృష్ణ, భూక్య సురేష్ నాయక్

పాలేరు డిసెంబర్ 25 నిజం చెపుతాం న్యూస్,,పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం,వరంగల్ క్రాస్ రోడ్ నందు ఈ రోజు వార్త ఆఫీస్ ఎదురుగా వావ్ ఎకో మోటార్స్ వారి ఎలక్ట్రిక్ బైక్ షోరూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తుంబురు దయాకర్ రెడ్డి.నూతన హంగులతో చాలా అధునాతన సాంకేతిక సదుపాయాలతో కూడిన బైక్లు మార్కెట్ లోకి రావడం,కాలుష్య నివారణ కు దోహద పడుతుందని, చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. రాబోవు రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాల ద్వారా కాలుష్య నివారణ జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా బైక్ నడిపి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సహకార శాఖ మంత్రివర్యులు క్యాంపు కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా.శివ రామకృష్ణ,భూక్యా సురేష్ నాయక్,షోరూం నిర్వాహకుడు అజ్మీరా.రాజేష్, ఖమ్మం రూరల్ మండల నాయకులు కల్లెం శేష్ రెడ్డి, కొక్కు రాజు, భరత్,సత్తార్ తదితరులు పాల్గొన్నారు

సెయింట్ జోసెఫ్ చర్చి, లో క్రిస్మస్ వేడుకలు ప్రత్యేక ప్రార్థనలు

- సెయింట్ జోసెఫ్ చర్చి, ఫాదర్ ప్రకాష్

- ఎం.కిషోర్,ఏం మహేశ్వరి వి రమేష్ బాబు ఉమామహేశ్వరి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ డిసెంబర్ 25 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు అశోక్ నగర్ లో సెయింట్ జోసెఫ్ చర్చి,లో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన చర్చి కమిటీ సభ్యులు క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు క్రిస్మస్ పండుగను మీ అందరితో జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు ఈ చర్చిలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని ఎంతో నిష్ట నియమాలతో ప్రార్థనలు చేసిన మీ అందరికీ ఆ ఏసుప్రభు కృప కటాక్షాలు కలుగుతాయని అన్నారు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మాడ్గుల డిసెంబర్ 25 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రంతో పాటు పాత బ్రాహ్మణపల్లి,ఇర్విన్,రెడ్డి పురం చంద్రయన్ పల్లిలో ఏసుక్రీస్తు జన్మదినాని పునస్మరించుకొని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతబ్రాహ్మణపల్లిలో అగ్నిజ్వాల ప్రార్థన మందిరంలో పాస్టర్ సోలోమోన్ రాజు,సత్య కృపల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రఘురాం నాయక్ పాల్గొని పాస్టర్ తో కలిసి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి క్యాలెండర్ ఆవిష్కరించి యేసు క్రీస్తుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్టు పాస్టర్ వివరించారు.ఈ సందర్భంగా క్రీస్తు మతస్తులకు పాస్టర్ జోఫీ బ్రదర్ క్రీస్తుశక పురుషుడని క్రీస్తు మార్గాలు ప్రతి ఒక్కరు అనుసరిస్తే పగ ద్వేషాలు ఉండవు అని క్రీస్తు మార్గం ప్రేమ మార్గమని,ప్రేమతోనే ప్రజలందరినీ చూడాలని స్ఫూర్తిదాయకమైన మంచి సందేశాన్ని ఆయన వారికి వివరించి చెప్పారు.క్రీస్తు జననం సర్వ లోకానికి పర్వదినమని అన్నారు.పాత బ్రాహ్మణ పల్లిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మసిస్ట్ కృష్ణయ్య,ఏసుక్రీస్తు మతస్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా మాస్టర్ మైండ్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవం..

- పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25(నిజం చెపుతాం) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లోగల విశ్వనాథ గార్డెన్స్ లో "ది మాస్టర్మిండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ " హెచ్ ఎమ్ టీ స్వర్ణపురి బ్రాంచ్ వారు ఏర్పాటుచేసిన మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను కార్పొరేటర్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు సందడి చేశారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. క్రమశిక్షణతో రాణించి పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేయాలని పిలుపునిచ్చారు. క్రీడలు, విద్య ఇతర రంగాల్లో రాణిస్తేనే గుర్తింపు లభిస్తుందన్నారు. పాఠశాలలో విద్యనభ్యశించి ఉన్నత శిఖరాలకు చేరుకున్న పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణం, సుందరమైన క్రీడా మైదానాలు, ఉత్తమ ఉపాధ్యాయులు లభించడం విద్యార్థుల అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం క్రీడల్లో, ఆటపోటీల్లో మరియు విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు, షిల్డ్ లను కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ %డ% కృష్ణవేణి గ్రూప్ అఫ్ స్కూల్స్ ఛైర్మెన్ రాజు సంగని గారు, ఫార్మర్ జుడీషియల్ మెంబర్ ఏపి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోక సత్యనారాయణ రావు, మాస్టర్ మైండ్స్ స్కూల్ డైరెక్టర్ రామకృష్ణ, స్కూల్ టీచర్స్ %డ% స్టాఫ్ విద్యార్థులు వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : - పెట్టుబడి రెండింతలు అవుతుందని రియల్ మోసాల బారిన పడవద్దు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ ముహంతి.. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో 2024 సంవత్సరానికి సంబంధించి వర్షిక పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పత్రిక సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ ముహంతి,మాట్లాడుతూ గత సంవత్సరం 2023,తో పోల్చుకుంటే ఒక్క సైబర్ క్రైమ్ లో తప్ప మిగతా అన్నిటిలోనూ గత ఏడాది కంటే కొంతమేర నేరాలని ఆరికట్ట కలిగాము సైబర్ క్రైమ్ ఇంతలా పెరిగిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని సైబర్ క్రైమ్ అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కలిగేలా కొంతమంది ప్రముఖులతో పలు అవగాహన కార్యక్రమాలు చేసామని మునుముందు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేసి ప్రజలకు సైబర్ క్రైమ్ పట్ల పూర్తి అవగాహన కలిగేలా చేస్తామని, అలాగే ఫ్రీ లాంచ్ ఆఫర్ లంటూ రియల్ మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా పెట్టుబడి రెండింతలవుతుందని అత్యాశకు పోయి రియల్ మోసాల బారిన పడవద్దని ఈ విషయాన్ని పత్రికా ముఖంగా తెలియజేస్తూ, అలాగే రికవరీ చేసిన వాటి వివరాలను పాత్రికేయులకు వివరించారు,సైబర్ క్రైమ్ పిఎస్, సైబరాబాద్ పోలీసులు పురోగతి సాధించిన కేసుల వివరాలు, రికవరీ చేసిన మొత్తం.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 5717/2024, బాధితుడి రూ. 1,33,46,500/- పెట్టుబడి మోసం నుండి రూ. 96,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది..కేస్ రిజిస్టర్ సంఖ్య : 6103/2024, (1) డిజిటల్ అరెస్ట్ మోసానికి పాల్పడినందుకు కేరళ రాష్ట్రం ఎర్నాకులం నుండి నిందితుడిని అరెస్టు చేసి, రూ. 61,76,157/- మరియు నిందితుడి వద్ద నుండి నేరారోపణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.. కేసు రిజిస్టర్ సంఖ్య : 3012/2024, బాధితుడి రూ. 60,00,000/- డిజిటల్ అరెస్ట్ మోసం మరియు మొత్తం కోల్పోయిన మొత్తం రూ. 60,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 5241/2024, బాధితుడి రూ. 72,57,874/- పెట్టుబడి మోసం నుండి రూ. 56,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 4305/2024, బాధితుడి రూ. 1,23,28,373/- పెట్టుబడి మోసం నుండి రూ. 42,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 2018/2024, బాధితుడి రూ. 18,26,194/- డిజిటల్ అరెస్ట్ మోసం మరియు మొత్తం కోల్పోయిన మొత్తం రూ. 18,26,194/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. సర్టిఫైడ్ క్రైమ్ ప్రివెన్షన్ స్పెషలిస్ట్, క్రిప్టోకరెన్సీ మోసానికి వ్యతిరేకంగా జరిగిన దాంట్లో గణనీయమైన ప్రభావాన్ని చూపింది, మొత్తం ?11.3 కోట్ల (13.44 మిలియన్ యు ఎస్ డి టి) నష్టంతో 34 కేసులను విశ్లేషించింది. ప్రైవేట్ వాలెట్ల యొక్క బహుళ గొలుసులను ఛేదించడం, 89 ప్రమేయం ఉన్న వాలెట్లలో 51,ని గుర్తించింది మరియు ఓ కే ఎక్స్ మరియు బినాన్స్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలలో డెబిట్ ఫ్రీజ్‌లను సురక్షితం చేసింది. మేము ఒక సందర్భంలో ?9.3 లక్షలు (11,089.55 యు ఎస్ డి టి) మరియు మరొక సందర్భంలో 1.65 లక్షలు (1,969.22 యు ఎస్ డి టి)తో రికవరీ ప్రక్రియను ప్రారంభించాము, ఈ సంక్లిష్ట డిజిటల్ ల్యాండ్‌స్కేప్.. మరిన్ని నిధులను రికవరీ చేసి న్యాయం జరిగేలా మేము కృషి చేస్తామని మా అవిశ్రాంత ప్రయత్నాలు కొనసాగుతాయి తెలియజేశారు, ఈ 2024 వార్షిక పత్రికా సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్. తో పాటు పాల్గొన్న అధికారులు మాదాపూర్ డిసిపి డా. వినీత్ జీ, ఐపీఎస్., మేడ్చల్ డిసిపి ఎస్. కోటి రెడ్డి, ఐపీఎస్. బాలానగర్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపీఎస్.రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ కె నరసింహ, ఐపీఎస్,(ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ వింగ్) (ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ వింగ్) డిసిపి సృజన కర్ణం, ఎకనామిక్ ఆఫ్రెండ్స్ వింగ్ డిసిపి కె ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డిసిపి బి. శ్రీ బాలా, డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి శ్రీ, రోడ్ సేఫ్టీ వింగ్ డిసిపి ఎల్ సి, నాయక్, మేడ్చల్ ఎస్ఓటి డిసిపి శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ ఓ టి, డిసిపి శోభన్ కుమార్, సైబరాబాద్ కార్ (హెచ్ ఆర్ టి ఆర్ ఎస్)డిసిపి సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి కుమార్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ ఏడిసిపి జయరాం, మాదాపూర్ (ఎం అండ్ ఓ) ఏడిసిపి జయరామ్, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న,(హెచ్ క్యూ ఆర్ టి ఎస్) ఏడిసిపి షేక్ షమీర్, ఏడిసిపి అడ్మిన్ రవిచందన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి రవికవి కుమార్, బలాల్‌నగర్ లా అండ్ ఆర్డర్ ఏబిసిపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

మృతుడి కుటుంబానికి కలకొండ మాజీ సర్పంచ్ తోడ్పాటు

మాడ్గుల డిసెంబర్ 25 (నిజం చెపుతాం): మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వంగూరు మాసయ్య ఇటీవలే అనారోగ్యతో బాధపడుతు మృతి చెందాడు.ఈ మేరకు కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి మృతుడి కుటుంబానికి తోడ్పాటునం దించేందుకు ముందుకు వచ్చి తక్షణ సహాయంగా 50 కిలోల బియ్యం అందించడం జరిగిందని బిఆర్ఎస్ యువజన విభాగం మండల కోశాధికారి గోరెంట్ల మల్లేష్ యాదవ్ తెలిపారు.ఈ మేరకు అట్టి బియ్యాన్ని బుధవారం మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు,గ్రామస్తులు చింతపల్లి బక్కయ్య,ఎండి జహంగీర్, పల్లె నరేష్,పులి మణికంఠ,కలకొండ శ్రీశైలం,కలకొండ శ్రీను తదితరులతో కలిసి అందజేయడం జరిగిందని మల్లేష్ యాదవ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో మృతుడి కుటుంబీకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నట్లు ఆయన వివరించారు.

ఘనంగా వాజపేయి 100వ జయంతి...

గండిపేట్, డిసెంబర్ 25 (నిజం చెపుతాం): భారతీయ జనతా పార్టీ నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి 100వ జన్మదిన సందర్భంగా కోకాపేట్ గ్రామంలో మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను పంపిణీ చేశారు. ముందుగా వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, స్వచ్ఛభారత్ కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు మెండే నాగేష్, నెల్లిపల్లి బుచ్చిరెడ్డి, కౌకుంట్ల ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆలూరి జైపాల్ రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు దండోటికర్ నాగేష్, దారుగోపల్లి శ్రీనివాస్, బండమీది కిరణ్, నార్సింగి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గోవిందు, శివరాజ్, నార్సింగ్ మున్సిపాలిటీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు మద్దూరి అనిల్ కుమార్, నార్సింగి మున్సిపాలిటీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు సొంటి శేఖర్, అప్ప రాజేందర్ రెడ్డి, రాజ్ కిరణ్, కుమ్మరి చిన్నన్న, అరవింద, రవి కృష్ణ గౌడ్, సాయి కిరణ్, వెంకటేష్, గణేష్, చంద్రమౌళి, కార్తీక్, దాసరి కృష్ణ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ లో...

దివంగత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్పేయి 100వ

జయంతి సందర్భంగా గుడిమల్కాపూర్ లో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా కార్యదర్శి దేవర వంశీ ఆధ్వర్యంలో దాదావాడి జైన్ మందిర్లో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి వృద్ధులకు పండ్ల పంపిణీ చేపట్టారు.

జియాగూడలో...

వాజ్పేయి జయంతి సందర్భంగా కార్పొరేటర్ దర్శన్ ఆధ్వర్యంలో జియాగూడలో క్రికెట్ మ్యాచ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా

హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, మహిళ రాష్ట్ర నాయకురాలు ఉమారాణి, ఎస్సీ మోర్చా నాయకులు పూర్ణ చంద్రరావు, లంగర్ హౌస్ డివిజన్ అధ్యక్షుడు నాగేంద్ర ప్రకాష్ రెడ్డి, భాజపా యువ నాయకులు దేవర వంశీ వాజ్పేయి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

బీఆర్ఎస్ యువ కార్యకర్త బద్దుల యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఎల్లికట్ట బిఆర్ఎస్ కార్యకర్తల సమిష్టి ఆర్థిక సహాయం 1,00,000/

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 25 ఫరూక్ నగర్ .మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త బద్దుల యాదయ్య కుటుంబానికి బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ సమిష్టిగా లక్ష రూపాయలు పోగు చేసి మృతి చెందిన బుద్ధుల యాదయ్య కుటుంబానికి అండగా నిలబడాలనే ఉద్దేశంతో లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్సీ సవీన్ రెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబానికి అందించారు. చెక్కును అందజేసిన వారిలో బెంది శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయి యాదవ్,మాజీ సర్పంచ్ యాదయ్య, కంటెస్టెడ్ యంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబెర్స్, బిఆర్ఎస్ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార

నూతన అధ్యక్షునిగా చికొండ సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నిక

చింతపల్లి డిసెంబర్ 25 నిజం చెపుతాం. బుధవారం బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ ఆదేశాల మేరకు, బీసీ పొలిటికల్ యువజన జేఏసీ దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు చిక్కొండ సాయిరాం కురుమ నియామకం అయ్యారు. దేవరకొండ బీసీ సంఘం భవనం కార్యాలయంలో బీసీ పొలిటికల్ యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్ బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాయిరాం కురుమ మాట్లాడుతూ బీసీ పొలిటికల్ యువజన జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షులు ధనరాజ్ యాదవ్, చింతపల్లి మండల అధ్యక్షులు నాగరాజు గౌడ్, తోటపల్లి మల్లేష్,నాదిరి శ్రీశైలం, బైరగోండ బిక్షమయ్య ,ముద్దం శివ,గజ్జ అనిల్ గౌడ్,ఎండి ఖలీల్,నాదిరి శ్రీకాంత్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్మస్ వేడుకల్లో మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : - లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య, వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎంబీసీ ఛైర్మెన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వ దినశుభాకాంక్షలుతెలిపారు. యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమా, దయ, కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్భంగా వారుతెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయుడు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని, కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లింగబాబు, నాగేష్, గణేష్ యాదవ్,బ్రహ్మయ్య, సీత, కేశవ్, కృష్ణనాయక్ లు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా జక్కడి శివ చరణ్ రెడ్డి...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : - యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన జక్కడి శివ చరణ్ రెడ్డి కి హార్దిక శు భాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దొంతి సాయి కిషోర్ ముదిరాజ్.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : - ఏసు ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గం మరియు డివిజన్ ప్రజలపై ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాక్షించారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ నగర్ సీఎస్ఐ వెస్లీ చర్చ్ మరియు పలు చర్చిలను తదితర పాస్టర్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్. ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్పొరేటర్చే క్రిస్మస్ స్పెషల్ కేక్ కట్ చేయించి క్రిస్మస్, న్యూ ఇయర్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రేమ, సహనం, త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రేమతో మెలగాలని పిలుపునిచ్చారు. పండగ వేళ శేరిలింగంపల్లి డివిజన్ లో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, తదితర చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ యూత్ ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (నిజం చెపుతాం) : - సోమాజిగూడ ప్రెస్ క్లబ్ వేదికగా జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి, రాష్ట్ర యాదవ మహాసభ మరియు బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఆలిండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన జూబ్లీహిల్స్ యూత్ ఉపాధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ కి ఘన సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు మాట్లాడుతూ మరెన్నో పదవులు పొందాలని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ మేకల రాముల యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు శెట్టి వంశీ మోహన్ యాదవ్, బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, ఆ కె యాదవ్, మూడేత్తుల మల్లేష్ యాదవ్, రిషి వీరేందర్ పాములేటి యాదవ్ ఎడ్ల కిరణ్ శివ నాగార్జున మధు,శ్రీకాంత్ యాదవ్,గోవర్ధన్ యాదవులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

మాడ్గుల డిసెంబర్ 25 (నిజం చెపుతాం): భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి100వ జన్మదినం సందర్భంగా ఆయన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడుతు ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాదాసు వెంకటయ్య,దామర్ల అశోక్,అంతిరెడ్డి రాజురెడ్డి,పేర్ల హరీష్ రెడ్డి,బాతుక రమేష్, రాజమోని మల్లేష్,కడారి రాజు, మాదాసు శేఖర్, మాదాసు శివ,వెల్జాల శివ డాక్టర్ రఘురాం నాయక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.